విద్యుత్ ఛార్జీలు ఉపసంహరించకుంటే పతనం తప్పదు..

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: పెంచిన విద్యుత్ ఛార్జీలను, సర్దుబాటు చార్జీలను తక్షణమే ఉపసంహరించుకోవాలని, లేకుంటే ప్రభుత్వ పతనం ఖాయమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్ అన్నారు. విద్యుత్ చార్జీలు తగ్గించాలని, గత పది సంవత్సరాలుగా వాడిన కరెంటుకు బిల్లులు చెల్లించినా అదనపు చార్జీల పేరుతో ప్రస్తుత బిల్లులో వేయడాన్ని, స్మార్ట్ మీటర్ల భారం ప్రజలపై మోపడాన్ని నిరసిస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో శుక్రవార స్థానిక లిబర్టీ సినిమా హాల్ ఎదురుగా వున్న విద్యుత్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సంస్కరణల చట్టాన్ని తెచ్చి రాష్ట్రాల హక్కులను కాలరాస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రం వత్తిడికి తలొగ్గి వ్యవసాయ పంపు సెట్లకు మీటర్లు బిగించే కార్యక్రమం చేపట్టిందన్నారు. కేంద్ర, రాష్ట్ర విధానాల ఫలితంగా నిత్యజీవితావసర సరుకుల ధరలు, పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్ ధరలు పెద్ద ఎత్తున పెరిగాయని, రాష్ట్ర ప్రభుత్వం సర్దుబాటు ఛార్జీలు, ట్రూఅప్ ఛార్జీలు, ఇంధన సర్ ఛార్జీల పేరుతో ప్రజలపై విద్యుత్ ఛార్జీలు భారం మోపిందన్నారు. 2014 నుండి 2019 వరకు విద్యుత్ కొనగొళ్ళలో వచ్చిన నష్టాలు 2900 కోట్ల రూపాయాలను ప్రజలపై భారాలు మోపాం న్నారు. జగన్ ప్రభుత్వం ఈ భారాలను ఉపసహరిం చుకోవాలని లేని పక్షంలో విద్యుత్ చార్జీల పెంచిన గత ప్రభుత్వాలు ప్రజల ఆగ్రహానికి గురయ్యాయని ఈ ప్రభుత్వా నికి కూడా అదే గతి పడుతుందని హెచ్చరించారు. సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, సీపీఎం నగర కార్యదర్శి కె.నళిని కాంత్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నగర కార్య దర్శి గని రాజు, సిపిఐ ఎంఎల్

జంగాల అజయ్ కుమార్

న్యూడెమోక్రసీ నాయకులు వి.నరసింహారావు, తదితరులు పాల్గొని ప్రసంగించారు. వైసీపీ ప్రభుత్వం సర్దుబాటు చార్జీలు, ఇంధన చార్జీలు అంటూ రకరకాల పేర్లతో వాడిన దానికంటే ఎక్కువగా విద్యుత్ బిల్లు వేస్తున్నదని, గత సంవత్సరం విద్యుత్ ఛార్జీలు పెంచిందని ఇప్పుడు మరలా దొంగ చాటుగా అదనపు చార్జీల పేరుతో ప్రజలపై భారం మోపిందని విమర్శించారు. అనంతరం సబ్‌స్టేషన్ అధికారికి వినతి పత్రం అందజేశారు. సీపీఐ జిల్లా నాయ కులు మేడా హనుమంతరావు, ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి అరుణ్ కమార్, సీపీఐ నాయకులు బి.వెంకటేశ్వర రెడ్డి, నూతలపాటి చిన్న, మంగా శ్రీనినవాస్, దూపాటి వెంకటరత్నం, వామపక్ష నాయకులు సుధ, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీలు ఉపసంహరించాలని వామపక్షాల డిమాండ్

విశాలాంధ్ర-తాడేపల్లి : రాష్ట్రంలో పెంచిన విద్యుత్ చార్జీలు ఉపసంహరించుకోవాలని కోరుతూ శుక్రవారం తాడేపల్లి మహానాడు విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వామపక్ష నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెంచిందన్నారు. విద్యుత్ వాడకం బిల్లు కంటే ట్రూఅప్ ఛార్జీలు, సర్దుబాటు ఛార్జీలతోపాటు, 2014 నుంచి 2019 వరకు విద్యుత్ లావాదేవీలలో వచ్చిన నష్టాలు రూ.2900 కోట్ల రూపాయాలు ప్రతి నెల 36 నెలలు పాటు విద్యుత్ బిల్లుల్లో వేసి ప్రజలపై భారాలు మోపారని మండిపడ్డారు. బిల్లుల కంటే 2 రెట్లు అదనంగా ఇతర ఛార్జీలు వేస్తున్నారని ప్రభుత్వ విధానాల ఫలితంగా నిత్యవసర సరుకుల ధరలు, పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్ ధరలు పెద్ద ఎత్తున పెరిగాయని మండిపడ్డారు. ప్రభుత్వం స్పందించి పెంచిన విద్యుత్ ఛార్జీలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం కరెంట్ బిల్లులను దగ్ధం చేసి నిరసన తెలిపారు. విద్యుత్తు ఏఈకి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మునునూర్ సుహాస్, సీపీఎం నాయకులు దొంతి రెడ్డి శ్రీనివాస్ కుమారి, విజయభాస్కర్ రెడ్డి, సోలా ముత్యాల రావు, కొట్టె కరుణాకర్ రావు, కట్టా మేరీ, యానమాల బర్నిబాస్, కె.ఉషా, ఎస్.రేణుక, బాషా, ప్రభాకరరావు, కొండాబాబు, యు.చిరంజీవి పాల్గొన్నారు.

నులకపేట సబ్‌స్టేషన్ వద్ద: రాష్ట్రంలో పెంచిన విద్యుత్ చార్జీలు ఉపసంహరించుకోవాలని కోరుతూ శుక్రవారం తాడేపల్లి నులకపేట విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. అనంతరం విద్యుత్ సబ్‌స్టేషన్ కార్యాలయంలో వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మునగాల రామారావు, శీలం అనిల్, శీలం లక్ష్మణ, సీపీఎం నాయకులు బూరగ వెంకటేశ్వర్లు, గాదె సుబ్బారెడ్డి, శౌరి భర్థిలోమ్, దర్శి చిన్న దుర్గారావు, బి.ప్రభాకర్, బి.యేసయ్య, తులసిమ్మ, లిల్లమ్మ, సీపీఐ ఎంఎల్ పార్టీ నాయకులు కె.ఆదినారాయణ, సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు ఎం.చిన్నచిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు భారాలపై ఉద్యమించాలి..

విశాలాంధ్ర-మంగళగిరి : రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్తు చార్జీలు పెంచడానికి ప్రజలపై మోపుతున్న భారాలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని సీపీఐ, సీపీఎం నాయకులు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ చార్జీలు పెంపుదలను వ్యతిరేకిస్తూ శుక్రవారం సీపీఐ, సీపీఎం రాష్ట్ర సమితి పిలుపుమేరకు నగరంలోని గండాలయపేట విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద విద్యుత్ బిల్లులను మంటల్లో దహనం చేసి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు భారాన్ని ప్రజలపై మోపమని ఎన్నికల ముందు హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కానీ నేడు విద్యుత్ బిల్లులో అదనంగా చార్జీలు వేసి వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. కేసుల భయంతో కేంద్రాన్ని ప్రశ్నించలేని స్థితిలో జగన్‌మోహన్ రెడ్డి ఉన్నాడన్నారు. సుమారు రూ.50 వేల కోట్ల భారాలను ఇప్పుడు ప్రజలపై మోపుతున్నారని మండిపడ్డారు. విద్యుత్తు తక్కువ ధరకే దొరుకుతున్న మార్కెట్లో అధిక ధరకు కొనుగోలు చేస్తున్నారని విమర్శించారు. విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా ప్రభుత్వం వెనకడుగు వేసేలా ఉద్యమించాలని అన్నారు. సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎస్ఎస్ చెంగయ్య మాట్లాడుతూ పెరిగిన బిల్లులతో జనం గగ్గోలు పెడుతున్నారని, సర్దుబాటు ఛార్జీల పేరుతో ప్రభుత్వాలు సామాన్యుడి నడ్డివిరిచాయన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, పిల్లలమర్రి నాగేశ్వరరావు, బత్తూరి మోహనరావు, కాబోతు ఈశ్వరరావు, చిన్ని సత్యనారాయణ, ఉడత శ్రీనివాసరావు, మిట్టబోలు వెంకటేశ్వరరావు, గజవల్లి వెంకటకృష్ణ, గౌహర్ జానీ, పంతగాని మరియదాసు ముక్కంటి, వెంగళ కొండలరావు, ఎర్రగుండ్ల లక్ష్మణరావు, సీపీఎం నాయకులు ముసల ఫకీరయ్య, దుర్గారావు, పిల్లలమర్రి బాలకృష్ణ, బీవీ రాఘవులు, వై.కమలాకర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

వామపక్షాల ధర్నా

విశాలాంధ్ర-తెనాలి : వామ పక్షాల ఆధ్వర్యంలో ఏపిసిపిడిసిఎల్ డివిజనల్ ఇంజనీరు కార్యాలయం వద్ద శుక్రవారం ధర్నా చేశారు. అన్ని రకాల అదనపు విద్యుత్ ఛార్జీలను ఉపసంహరించాలని, వినియోగదారుల సమ్మతి లేకుండా స్మార్ట్ మీటర్లు బిగించరాదని వామపక్షాలవారు విమర్శించారు. సీపీఎం తెనాలి కమిటీ కార్యదర్శి కొల్లిపర బాబు ప్రసాద్ ధర్నాను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ 2000లో విద్యుత్ రంగంలో సంస్కరణలకు అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నించగా అడ్డుకోవడం జరిగిందని, ప్రపంచ బ్యాంకు తెలుగు ప్రజల చైతన్యానికి నివ్వెరబోయిందని చెప్పారు. మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చుపెట్టి ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. వెంటనే విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని నాయకులు డిమాండ్ చేశారు. సీపీఐ, సీపీఎం, వామపక్ష పార్టీ నాయకులు పాల్గొన్నారు.

దేశ సంపద అదానీ,అంబానీలకు దోచిపెడుతున్న కేంద్రం

విశాలాంధ్ర-మంగళగిరి : రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీల పేరుతో ప్రజలపై అదనపు భారాలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్ని వామపక్షాల ఆధ్వర్యంలో నగర పరిధిలోని ఆత్మకూరు సచివాలయం వద్ద శుక్రవారం విద్యుత్ బిల్లులను మంటలలో దగ్ధం చేసి, నిరసన కార్యక్రమాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత సామాన్య ప్రజలు నడ్డివిరిచే విధంగా విద్యుత్తు చార్జీల దగ్గర నుంచి నిత్యవసర వస్తువులు, పెట్రోలు, డీజిల్ రేట్లు రోజు రోజుకు పెరిగిపోతున్నడంతో సామాన్య ప్రజలకు బతుకు భారం అయిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే సర్దుబాటు చార్జీలు ట్రూ అప్ చార్జీల పేరుతో స్మార్ట్ మీటర్ల పేరిట విద్యుత్ చార్జీలు నెల నెల పెంచుకుంటూ పోతున్నారని మండిపడ్డారు. ఎలక్షన్‌కు ముందు ప్రచార సభలలో 500, 600 వస్తేనే కరెంటు బిల్లు సామాన్య ప్రజలు ఎలా కడతారని బహిరంగ సభలో చెప్పిన వైసీపీ ప్రభుత్వం ఇప్పుడు సర్దుబాటు చార్జీలు ట్రూ అప్ చార్జీలు సర్ చార్జీల పేరుతో విద్యుత్ బిల్లులు మోతమోగిస్తున్నారని, సామాన్య ప్రజలు ఇంట్లో కరెంటు వేసుకోవాలంటేనే భయపడాల్సిన పరిస్థితి వస్తుందని బిల్లు ఎన్ని వేలు వస్తుందో తెలియక సతమతమవుతున్నారని ఇళ్లల్లో ప్రజలు దీపాలు వెలిగించుకునే పరిస్థితికి వస్తుందేమోనని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చార్జీలు పెంచమంటే పెంచటం రాష్ట్ర సంపాదన మొత్తం మోదీ దత్తపుత్రులైన అదాని అంబానీలకు ఈ వైసీపీ ప్రభుత్వం దోచుపెడుతుందని అన్నారు. రాబోయే ఎన్నికలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఐ నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు, పంతగాని మరియదాసు, లక్ష్మణరావు, కొండలరావు, చేనేత కార్మిక సంఘం నాయకులు గజవల్లి వెంకటకృష్ణ, సీపీఎం నాయకులు ముసలా ఫకీరయ్య, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ భారాలు రద్దు చేయాలి

విశాలాంధ్ర- తుళ్లూరు : రాజధానిలోని రాయపూడి విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద విద్యుత్ భారాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సీపీఐ, సీపీఎంల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ళ శివశంకరరావు, సీపీఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.రవి మాట్లాడుతూ పెంచిన విద్యుత్ ఛార్జీలను తక్షణం ఉపసంహరించుకోవాలన్నారు. వినియోగించుకున్న విద్యుత్తు బిల్లుపై అదనంగా వేస్తున్న మరో ఆరు రకాల చార్జీలను రద్దు చేయాలని, ట్రూ ఆఫ్, సర్దుబాటు చార్జీలను ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. సర్దుబాటు చార్జీల విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, ప్రైవేట్ విద్యుత్ సంస్థలతో అడ్డగోలు ఒప్పందాలను రద్దు చేయాలని, ప్రభుత్వ విద్యుత్ ప్లాంట్లలో విద్యుత్ ఉత్పత్తిని పెంచాలని, కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రజలను బలిచేయడం మానుకోవాలని, విద్యుత్ వినియోగదారుల ప్రయోజనాలను కాపాడటంలో విఫలమైన విద్యుత్ నియంత్రణ మండలి, విద్యుత్ సమస్యలపై తక్షణం ప్రభుత్వం రాజకీయ పార్టీలతో సమావేశం ఏర్పాటు చేసి వెంటనే చర్చించాలని కోరారు. ధర్నా అనంతరం విద్యుత్ భారాలను రద్దు చేయాలని కోరుతూ వామపక్ష నేతలు విద్యుత్ అధికారులకు అర్జీ అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, సీపీఎం నేతలు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుపై విమర్శలు తగదు..

విశాలాంధ్ర-మంగళగిరి: గంజి చిరంజీవికి రాజకీయ బిక్ష పెట్టిన తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, ఆయన కుమారుడు టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా లోకేష్‌ను విమర్శించే అర్హత గంజి చిరంజీవికి లేదని టీడీపీ బీసీ పద్మశాలి నాయకులు హెచ్చరించారు. శుక్రవారం మంగళగిరి ఎమ్మెస్సెస్ కార్యాలయంలో టీడీపీ బీసీ పద్మశాలి నాయకులు మీడియా సమావేశం నిర్వహించి కర్నూలులో చిరంజీవి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. చంద్రబాబు, లోకేష్‌లను విమర్శిస్తే బీసీ సంఘాలతో కలిసి గంజి చిరంజీవి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. కోడి గుడ్లు, టమాటాలతో ఆయన చిత్రపటానికి సన్మానించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య మాట్లాడుతూ గంజి చిరంజీవి అవినీతే నారా లోకేష్ ఓటమికి ప్రధాన కారణం అని వాఖ్యనించారు. చి మంగళగిరి పట్టణ టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు దామర్ల రాజు, డాక్టర్ మునగపాటి వెంకటేశ్వరరావు, వింజమూరి చంద్రశేఖర రావు, జొన్నాదుల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు కేర్‌వెల్‌లో 'ఉచిత వైద్య శిబిరం'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : డాక్టర్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక గుంటూరువారితోటలోని కేర్‌వెల్ సూపర్‌స్పెషాలిటీ హాస్పటల్‌లో నందు శనివారం ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు 'ఉచిత వైద్య శిబిరాన్ని' నిర్వహిస్తున్నట్లు ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ షేక్. నాగూర్ బాషా శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అన్ని రకాల వ్యాధులకు సంబంధించి ఉచితంగా ఓపీ సేవలతో పాటు, 30 శాతం రాయితీతో వైద్య పరీక్షలు చేయనున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో గుంటూరు, గుంటూరు పరిసర ప్రాంత ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మేనేజింగ్ డైరెక్టర్ షేక్.రవూఫ్ బాషా కోరారు.

అన్వర్ భాష అరెస్టు వైసీపీ రాక్షస పాలనకు నిదర్శనం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: బక్రీద్ పండగ రోజున మైనార్టీ నేత అన్వర్ భాషను అరెస్టు చేయటం వైసీపీ రాక్షస పాలనకు నిదర్శనం జిల్లా టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ గని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మాచర్ల పట్టణంలో నివాసం ఉండే టీడీపీ మైనార్టీ నేత సయ్యద్ అన్వర్ భాషను బుధవారం అర్ధరాత్రి అరెస్టు చేయడం చాలా దుర్మార్గం. తెల్లారితే బక్రీద్ పండుగ నాడు కుటుంబ సభ్యులతో పండగ చేసుకోనివ్వకుండా... అలాగే నమాజ్ చేసుకోనివ్వకుండా అరెస్టు చేయడం దారుణమని అన్నారు. టీడీపీలో యాక్టివ్‌గా పని చేయడం నేరమా... ఇతనిపై ఏం కేసులు ఉన్నాయని అరెస్టు చేసారని ప్రశ్నించారు. ముస్లింలపై ప్రతిరోజు ఎక్కడో ఒకచోట దాడులు జరుగుతూనే ఉన్నాయి. కానీ ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లు ఉంటుందన్నారు. దాడులు, దౌర్జన్యాలు, దోపిడీలకు పాల్పడుతున్న వైసీపీ నాయకులకు పోలీసులు రాచ మర్యాదలు చేస్తూ... టీడీపీ నాయకులను మాత్రం అక్రమంగా అర్ధరాత్రులు అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్యఅని అన్నారు. 2024 ఎన్నికల్లో ముస్లింలు పెద్ద మొత్తంలో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిని ఇంటికి పంపించడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర-దుగ్గిరాల: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా దోమల అభివృద్ధిని నివారించవచ్చని వైద్యాధికారి డాక్టర్ సంధి పోగుసుమంత్ అన్నారు. మండల పరిధిలోని కంఠంరాజుకొండూరు గ్రామంలో శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా నీటినిల్వలను పరిశీలించి ఎబేట్ మందును పిచికారి చేయించడం జరిగినది. దోమల కాటు వలన మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, మెదడువాపు వ్యాదులు వస్తాయని తెనాలి ఇన్ ఛార్జ్ అసిస్టెంట్ మలేరియాఅధికారి వంగల పున్నారెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎంబీసీ రాజు, హెల్త్ విజిటర్ రాజ్యం, యం.యల్.హెచ్.పి. జార్జ్, ఏయన్.యం శ్రీలక్ష్మి, ఆషా కార్యకర్తలు పాల్గొన్నారు.

క్యాన్సర్ నివారణకు అన్ని చర్యలు: మంత్రి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రాష్ట్రంలో క్యాన్సర్ వ్యాధి నివారణకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజిని అన్నారు. గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి (జీజీహెచ్)లోని నాట్కో క్యాన్సర్ కేంద్రంలో ఎన్‌సీహెచ్ వార్షిక సమావేశంలో శుక్రవారం ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యులు ఆసుపత్రి సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు భరోసా, నాణ్యమైన చికిత్స ఇవ్వడానికే ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, ఆరోగ్యశ్రీ పథకంలో క్యాన్సర్ చికిత్సలను కూడా చేర్చినట్లు వెల్లడించారు. ఆరోగ్యశ్రీ పథకం నెట్వర్క్‌లో ఎం.ప్యానల్ హాస్పిటల్ సంఖ్య 919 నుంచి 2275కు పెంచినట్లు తెలిపారు. 2019 నుంచి రూ.5లక్షల వార్షిక ఆదాయం కలిగిన వారికి ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. 3257 వ్యాధులకు ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం అందిస్తున్నట్లు వెల్లడించారు. నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్య, విద్య రంగాలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఆరోగ్యశ్రీ సీఈఓ హరేందిర ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కోసం వందల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతుందన్నారు. డీఎంఈ డాక్టర్ నరసింహం, విశాఖ హోమీ బాబా క్యాన్సర్ ఆసుపత్రి డైరె క్టర్ ఉమేష్ మహాన్ శెట్టి, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఉమాజ్యోతి, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి, జనరల్ సర్జరీ హెచ్ఓడి డాక్టర్ వై.కిరణ్ కుమార్, నాట్కో వైస్ ప్రెసిడెంట్ నన్నపనేని సదాశివరావు, వైసీపీ తూర్పు మహిళా నాయకురాలు నూరి ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

విత్తన గోడౌన్‌లలో తనిఖీలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : జిల్లా వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన మూడు తనిఖీ బృందాలు గుంటూరు నగరంలో పట్నంబజారు, బస్టాండ్, రాజాగారితోట ప్రాంతాలలోని విత్తన షాపులు, గోడౌన్‌లలో తనిఖీలు చేసి పంటలకు అనుమతి లేని విత్తనాల అమ్మకాలను నిలుపుదల చేసినట్లు వ్యవసాయ అధికారులు బి.అంజిరెడ్డి, బి.కిషోర్, ఐ.సుబ్రహ్మణ్యంలు శుక్రవారం పేర్కొన్నారు. రూ.14, 23,373 విలువ కలిగిన మూడు వేల మిరప ప్యాకెట్లు (30కేజీలు),రూ.7,677 విలువ కలిగిన ప్రత్తికి చెందిన తొమ్మిది ప్యాకెట్లులతో మొత్తం రూ.14, 31,051 విలువ కలిగిన మూడు వేల తొమ్మిది ప్యాకెట్లు నిలుపుదల చేసినట్లు వారు తెలిపారు. ఈ తనిఖీలలో ఏడీలు టి.శ్రీనివాసరావు, సీహెచ్.సునీత, సీహెచ్ తిరుమలాదేవి తదితరులు ఉన్నారు.

ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు : కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ప్రజా ప్రతినిధుల నుండి అందే ఫిర్యాదులు, అర్జీలను సంబంధిత విభాగాధిపతులే ప్రత్యక్షంగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. శుక్రవారం కమిషనర్ ఛాంబర్‌లో నగరంలోని కార్పొరేటర్లతో వార్డ్‌ల్లో అభివృద్ధి పనులు, స్థానిక సమస్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ప్రజా ప్రతినిధులు ప్రజలతో మమేకమై ఉంటారని, వారు గుర్తించిన సమస్యలను వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్పొరేటర్లు తమ డివిజన్ లోని సమస్యలను వాట్స్ అప్ లో తెలిపినా కూడా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అన్వర్ బాషా అరెస్టుపై నిరసన

విశాలాంధ్ర-తాడేపల్లి: మాచర్ల నియోజకవర్గంలో టీడీపీ కార్యకర్త సయ్యద్ అన్వర్ బాషాను అక్రమంగా అరెస్ట్ చేయడం పట్ల నియోజకవర్గ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో తాడేపల్లి పట్టణం ఉండవల్లి సెంటర్‌లో శుక్రవారం పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. అక్రమ అరెస్టును నిరసిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ శాసన మండలి చైర్మన్ ఎం.ఎ షరీఫ్ మాట్లాడుతూ బక్రీద్ పర్వదినాన మైనారిటీ నాయకుడిని అక్రమంగా పోలీసులు తీసుకు వెళ్లడంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అర్ధరాత్రి వెళ వచ్చి హడావిడి చేసి మహిళలు, పిల్లలను భయాందోళనలకు గురిచేయడం ఎంతవరకు సమంజసం అని పశ్నించారు. సంబంధం లేని కేసులో 13వ ముద్దాయిగా అరెస్టు చేయడం దారుణమన్నారు. ఉద్దేశపూర్వకంగానే అన్వర్ సయ్యద్ బాషాను అరెస్ట్ చేసి కక్ష తీర్చుకున్నారని ఆరోపించారు. ఏపీలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణిస్తున్నాయన్నారు. రోజు రోజుకు మైనారిటీలపై దాడులు పెరిగిపోతున్నాయని ప్రతి రోజు రాష్ట్రంలో ఎక్కడో ఇకచోట మైనార్టీలపై దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జగన్ వైఖరి మార్చుకోకపోతే అన్నివర్గాల మద్దతుతో తీవ్రంగా ఉద్యమిస్తామని షరీఫ్ హెచ్చరించారు. నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అంతర్ జిల్లా ఘరానా దొంగ అరెస్ట్

రూ.10 లక్షల సొత్తు రికవరీ

విశాలాంధ్ర-పొన్నూరు : చెడు వ్యసనాలకు అలవాటు పడి ఇళ్లల్లో దొంగతనాలు చేస్తూ తనదైన స్టైల్‌లో తప్పించుకుంటూ తిరుగుతున్న అంతర్ జిల్లా ఘరానా దొంగను గుంటూరు జిల్లా పోలీసులు శుక్రవారం అరెస్టు చేసి కటకటాల వెనక్కు పంపించారు. వివరాల్లోకి వెళితే పల్నాడు జిల్లా వినుకొండ పట్టణానికి చెందిన దేవరకొండ రాంబాబు గత నెల 5వ తేదీ అర్ధరాత్రి గుంటూరు జిల్లా పెదకాకాని గ్రామంలోని గౌడపాలెంకు చెందిన కారంకి హరిబాబు ఇంట్లో తలుపు తాళాలు పగలగొట్టి బీరువాలో ఉన్న 80 గ్రాముల బంగారంతో పాటు రూ.70 వేల నగదును అపహరించుకుపోయాడు. బాధితుడు కారంకి హరిబాబు ఫిర్యాదు మేరకు గుంటూరు అడిషనల్ ఎస్పీ ఏ.శ్రీనివాసరావు నేతృత్వంలో మంగళగిరి నార్త్ ఎస్డీపీఓ జె.రాంబాబు పర్యవేక్షణలో జిల్లా సీసీఎస్ ఇన్‌స్పెక్టర్లు బి.శ్రీనివాసరావు, వెంకన్న చౌదరి, పెదకాకాని సీఐ బి.సురేష్ బాబు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది మూడు బృందాలుగా ఏర్పడి ముద్దాయి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. పెదకాకానిలో సీసీ ఫుటేజ్ ఆధారంగా ముద్దాయి కదలికలను పసిగట్టి శుక్రవారం పెదకాకాని మండలం గొల్లమూడి గ్రామం అడ్డరోడ్డు వద్ద అనుమానాస్పదంగా వ్యక్తి తిరుగుతున్నట్టు సమాచారంతో పోలీసు బృందం వెళ్లి అదుపులోకి తీసుకొని విచారించగా అంతర్ జిల్లా దొంగ రాంబాబుగా నిర్ధారించారు. శుక్రవారం పెదకాకాని పోలీస్ స్టేషన్లో రాంబాబును విలేకరుల ముందు ప్రవేశపెట్టారు. అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ దొంగ రాంబాబుపై 100 కేసులు వివిధ జిల్లాలలో నమోదు అయ్యి జైలు శిక్ష అనుభవించినట్లు తెలిపారు. అతని వద్ద నుంచి రూ.10 లక్షలు రికవరీ చేశామన్నారు. అంతర్ జిల్లా దొంగను పట్టుకున్న పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ ఆరిఫ్ ఆఫీజ్ అభినందించినట్లు ఆయన తెలిపారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

ఉపా చట్టం రద్దు చేయాలంటూ నిరసన

విశాలాంధ్ర-పొన్నూరు : తెలం గాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మేధావులు, ప్రజాస్వామిక వాదు లు, ప్రజాసంఘాలు, రచయి తలు, కవులు, కళాకారులు, మహిళా సంఘాలు, హక్కుల సంఘాలు, విద్యార్థి సంఘాల నాయకు లపై ఆయా ప్రభుత్వాల ఆదేశాలతో పోలీసులు నమోదు చేసిన అక్రమ కేసులు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఉపా రద్దు పోరా ట కమిటీ ఆధ్వర్యంలో పొన్నూరు పట్టణంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా చిలుకా కమిటీ కన్వీనర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ మోదీ, కేసీఆర్, జగన్ ప్రభుత్వాలు ప్రజా సమస్యలపై మాట్లాడుతున్న వారిపై 'ఉపా' చట్టాన్ని ప్రయోగిస్తూ అణిచివేత చర్యలకు పాల్పడుతున్నాయన్నారు. ప్రభుత్వాలు ఉద్యమకారులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ జులై 15న విజయవాడ ధర్నా చౌక్‌లో మహా ధర్నాను నిర్వహించనున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ టి.రాజా రావు, వంకాయలపాటి ప్రభాకర్, బి.కొండారెడ్డి, కె.కృష్ణ, తోడేటి శ్రీని వాస్, తమలపాకుల సుబ్బారావు, బలగాని వెంకటేశ్వర్లు, పొందుగల మస్తాన్ రావు, సామ్రాజ్యం, కుమారి, నైనా, మోషే పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచండి

విశాలాంధ్ర-కొల్లిపర : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, దోమల అభి వృద్ధిని నివారించవచ్చని మున్నంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ చిక్కాల లక్ష్మీసుధ అన్నారు. గ్రామంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా నీటి నిల్వలను పరిశీలించి ఎబేట్ మందును పిచికారి చేయిం చారు. నీటి నిల్వాలు ఉంటు దోమల లార్వాలు అభివృద్ధి చెందుతాయని, దోమలు ప్రజారోగ్యానికి ప్రథమ శత్రువులని, మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, మెదడు వాపు వ్యాదులు వస్తాయని వైద్యాధికారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యవిస్తరణాధికారి వంగర బుజ్జిబాబు, హెల్త్ విజిటర్ డి.దవనం, సాయిబాబు, ఏఎన్ఎం పులి కుసుమ, ఆషా కార్యకర్త సుజాత పాల్గొన్నారు.

సక్రమంగా రేషన్ సరకులు అందించాలి

విశాలాంధ్ర-చేబ్రోలు: కార్డు దారులకు సక్రమంగా రేషన్ సరుకులు అందించాలని తహశీల్దార్ గోపాల్ కృష్ణ పేర్కొన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం డీలర్లకు, ఎండియూ ఆపరేటర్ల లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కోసం ప్రజా పంపిణీ వ్యవస్థను తీసుకు వచ్చారని, ప్రభుత్వం అందిస్తున్న నిత్యవసర సరుకులను ఎండీయూ ఆపరేటర్లు సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. వారికి కేటాయించిన సమయంలో కార్డుదారులకు సరుకులు అందించాలన్నారు. ప్రతి రోజు ఒక గ్రామంలో పంపిణీ ఏ విధంగా జరుగుతోందో పరిశీలిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయ్ డిప్యూటి తహసీల్దార్ భువనేశ్వరి, డీలర్లు, ఎండీయూ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

విశాలాంధ్ర, తెనాలి : తెనాలి, ఐతానగర్ ఎస్ఎస్ ఎస్యం హైస్కూలు విద్యార్థులకు శుక్రవారం 1వ వార్డు కౌన్సిలర్ గద్దెటి సురేంద్ర సైకిళ్ళు పంపిణీ చేశారు. పొరుగూరి నుండి వచ్చే విద్యార్థుల సౌకర్యార్థం 23 మందికి లైన్స్ క్లబ్ ఆఫ్ వైకుంఠపురం వారి సహాయార్థం విద్యార్థులకు సైకిళ్ళు అందాయని హెచ్.యం. రాజకిషోర్ అన్నారు. యంఈఓ మేకల లక్ష్మీనారాయణ, కౌన్సిలర్ సురేంద్ర, సైకిళ్లు పంపిణీ చేశారు. ఎంఈఓ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలతో పాటు అదనంగా నగదు ప్రోత్సాహం, మోటివేషన్ క్లాసులు నిర్వహిండం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో ప్రసాద్, హరినాథ్, శర్మ, ప్రసూనదేవి, బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సుప్రియా సూలె జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు : మేడికొండూరు మండలం, పేరేచెర్లలోని హజరత్ గంజే షాహిద్ ఔలియా దర్గా ఆవరణలో నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, పార్లమెంటు మెంబర్ సుప్రియా సూలే జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం నేషనల్ వైస్ ప్రెసిడెంట్ జమీల్ అహ్మద్ బేగ్ ఆధ్వర్యంలో గంజే షాహిద్ దర్గాలో చిన్నారులతో కేక్ కట్ చేయించారు. ఆమె మరిన్ని ఉన్నతపదవులు అధిరోహించాలని, రాజకీయాలలో కీలక పాత్ర పోషించాలని కోరుకుంటు అల్లాకు దువా చేసినట్లు జమీల్ అహ్మద్ బేగ్ తెలియజేశారు.

పార్టీలకతీతంగా అభివృద్ధి పనులు

విశాలాంధ్ర-తాడికొండ : రాష్ట్ర ప్రభుత్వం పార్టీలకతీతంగా అభివృద్ధి పనులను చేపట్టుతుందని వైసీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ అన్నారు. పొన్నెకల్లు గ్రామ రాజీవ్ కాలనీలో శుక్రవారం గడప గడప కార్యక్రమాన్ని నిర్వహించారు. కాలనీ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ స్మశాన వాటిక వద్ద కల్వర్టు నిర్మాణానికి జిల్లా పరిషత్ నిధులు రూ.5 లక్షలు కేటాయించారు. కల్వర్టుకు శంకుస్థాపన చేశారు. సురేష్ కుమార్ మాట్లాడారు. గ్రామాలలో పార్టీలు కుల మతాలకతీతంగా అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు ప్రకటించారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని పథకాలు ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేస్తున్నామని కొనియాడారు. 14 సంవత్సరాలు అధికారంలో ఉన్న చంద్రబాబు ఏనాడైనా పేదల సంక్షేమం గురించి పట్టించుకున్నాడా అని నిలదీశారు. సంక్షేమ పథకాలు తమ పార్టీ వారికి ఇచ్చేవారని అన్నారు. నేడు ఆ దుస్థితి లేదన్నారు. పారదర్శక పాలన కోసం సచివాలయ వ్యవస్థను తీసుకురావడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సర్పంచి నూకతోటి మేరెమ్మ, ఎంపీటీసీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వెల్లలూరులో మాజీ క్రికెటర్ అంబటి రాయుడు

విశాలాంధ్ర-పొన్నూరు: మండలంలోని వెల్లలూరు గ్రామంలో జరుగుతున్న శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవానికి శుక్రవారం ప్రముఖ మాజీ క్రికెటర్ అంబటి రాయుడు స్థానిక ఎమ్మెల్యే కిలారి రోశయ్యతో కలిసి శ్రీరాజ్యలక్ష్మి గోదాదేవి సమేత వేంకటేశ్వరస్వామి దేవస్థానం నందు ప్రత్యేక పూజలు నిర్వహించి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే కిలారి రోశయ్య మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన క్రికెటర్ అంబటి రాయుడు ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి ప్రజాసేవ చేయాలని ఆకాంక్షించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు అంబటి రాయుడుతో పాటు ఎమ్మెల్యే కిలారిని సన్మానించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇక్కుర్తి మల్లికార్జునరావు, ఆలయ చైర్మన్ బండి రేణుకయ్య, కటారి వెంకట రమణ, వైస్ ఎంపీపీ అంబటి రాఘవయ్య, పెరవలి మస్తాన్, ఇక్కుర్తి అంకమ్మ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

కలెక్టర్, జేసీ ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-వినుకొండ: తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా వినుకొండ కొండ పై గల శ్రీ రామలింగేశ్వర స్వామి తిరునాళ్ళ సందర్భంగా ద్వితీయ అఖండ జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి, జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ కుటుంబ సమేతంగా పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా దివ్య అఖండ జ్యోతిని వెలిగించారు. ఈ కార్యక్రమంలో వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు, మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జునరావు, నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండల కేంద్రమైన రొంపిచర్లలో గల ప్రాథమిక ఆరోగ్యకేంద్రమును శుక్రవారం నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తనిఖీ చేశారు. హాస్పిటల్లో సిబ్బంది హాజరు పట్టికను, రికార్డులను పరిశీలించారు. సిబ్బంది పనితీరును పరిశీలించి వారికి తగు సూచనలు చేశారు. రోగులకు అందుతున్న వైద్యమును వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ విద్య, వైద్యమునకు అత్యధికంగా నిధులు కేటాయించారు. ప్యామిలీ డాక్టర్ విధానం ద్వారా మారుమూల గ్రామస్థులకు మెరుగైన వైద్య సేవలు అందించటం జరుగుతుందని అన్నారు. హాస్పిటల్ కు వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని అన్నారు. తొలుత గ్రామంలో పర్యటించారు. గ్రామంలో ఇటీవల మృతి చెందిన వైసిపి నాయకులు కల్లి సుబ్బారెడ్డి మాతృమూర్తి రామతీర్థమ్మ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పిల్లి ఓబుల్ రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ పచ్చవ రవీంద్రబాబు, గ్రామ మాజీ సర్పంచ్ పడాల చక్రారెడ్డి, విఆర్ఓ పడాల సుబ్బారెడ్డి, వైద్యాధికారిణి డా.స్వాతి, ఆశాకార్యకర్తలు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర-దుర్గి: రైతు సంక్షేమమే సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ ధ్యేయమని మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు యేచూరి సునీత సాయి శంకర్ అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో శుక్రవారం వ్యవసాయ శాఖ ఎఓ అమీర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డా.వైఎస్ఆర్ ఉచిత పంటల బీమా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన ఖరీఫ్-2022 సంవత్సరానికి సంబంధించిన పంటల బీమా అర్హుల జాబితాను ప్రదర్శించారు. పంటల బీమా వలన ఏ సంవత్సరం నష్టపోయిన రైతులకు అదే సంవత్సరం లబ్ది అందేలా గత 3సంవత్సరాలుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందించటం జరిగుతుందన్నారు. మండల వ్యవసాయా ధికారి అమీర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో 2022 ఖరీఫ్ సీజన్లో ప్రత్తి, కంది పంటలు సాగుచేసిన 10వేల మంది రైతులకు పంటల బీమా పథకం కింద రూ.9కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. రైతులందరూ విధిగా పంట నమోదు, ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ శివప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ రాజు పాల్గొన్నారు.

ఆర్టీసీకి రూ.8.16లక్షల ఆదాయం

విశాలాంధ్ర-వినుకొండ: తొలి ఏకాదశి పండుగ సందర్భంగా గురువారం వినుకొండలో కొండపై శ్రీ రామలింగేశ్వర స్వామి తిరుణాల సందర్భంగా వినుకొండ ఆర్టిసి కొండపైకి భక్తుల సౌకర్యార్థం ఘాట్రోడ్ మీదుగా 30 బస్సులు కొండపైకి నడిపినట్లు ఆర్టిసి డిపో మేనేజర్ కోటేశ్వర్ నాయక్ తెలిపారు. దీనివల్ల రూ.8.16లక్షల ఆదాయం వచ్చినట్లు తెలిపారు. వినుకొండ డిపోకు చెందిన 22 బస్సులు పెట్టగా ఇతర డిపోల నుండి మరో ఎనిమిది బస్సులు రప్పించినట్లు ఆయన తెలిపారు. ఏడాది భక్తుల రద్దీ బాగా పెరిగినట్లు తెలిపారు. అయితే తిరునాళ్ల రోజే. బక్రీదు. పండుగ రావడంతో కొంతమంది సిబ్బంది సెలవు పెట్టడంతో కొన్ని బస్సులు కొండపైకి తిప్పలేకపోయామని ఆయన తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా బస్సులు నడిపామన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

విశాలాంధ్ర-శావల్యాపురం: పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులు సహకరించడం అబినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమామహేశ్వర రావు అన్నారు. మండలంలోని కారుమంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విదులు నిర్వహిస్తున్న యెండ్లూరి శ్రీనివాసరావు వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం పది వేల రూపాయల విలువైన 100 ప్లేట్లు, గ్లాసులను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నతస్థానాలకు ఎదగాలని కోరారు. ఈకార్యక్రమంలో పిఎంసి చైర్మన్ అక్బర్, ఉపాధ్యాయులు కిషోర్ బాబు, శ్రీనివాసరావు, సిఆర్పి ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.

పట్టపగలు ఇంట్లో చోరి

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక కొండమెట్ల వీధిలో గురువారం పట్టపగలు ఓ ఇంట్లో ఎవరూ లేని సమయంలో దొంగలు పడి సుమారు మూడు లక్షలు విలువైన బంగారం దోచుకు వెళ్లారు. బాధితుడు ఇంటి యజమాని ఎస్కే సుభాని ఇంటికి తాళం వేసి బజారుకు వెళ్లి తిరిగి వచ్చి ఇంట్లోకి వెళ్లి చూడగానే బీరువా పగలగొట్టి అన్ని వస్తువులు కింద పడేసి ఉండడాన్ని గమనించాడు. బీరువాలో ఉన్న మూడు లక్షల విలువైన బంగార ఆభరణాలు కనపడలేదు. దొంగలు పై ఇంటికి రంధ్రం వేసి లోపలకు ప్రవేశించి చోరీకి పాల్పడినట్లు బాధితుడు తెలిపాడు . బాధితుడు ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

తిరునాళ్లలో అపస్మృతి...

విశాలాంధ్ర-వినుకొండ: తొలి ఏకాదశి పండుగ సందర్భంగా వినుకొండ కొండ క్రింద బొల్లా బ్రహ్మనాయుడు గెస్ట్ హౌస్ వద్ద ఏర్పాటుచేసిన వైసిపి ఎలక్ట్రికల్ ప్రభల వద్ద అపశృతి చోటుచేసుకుంది. గురువారం రాత్రి వీచిన ఈదురు గాలులకు ఎలక్ట్రికల్ ప్రభ కూలీ ప్రజలపై పడటంతో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో శివరాం, తేజస్విని పరిస్థితి విషమంగా ఉండటంతో గుంటూరు తరలించారు.

పెంచిన విద్యుత్ చార్జీలు ఉపసంహరించుకోవాలి..

జిల్లావ్యాప్తంగా వామపక్షాల ధర్నా

విశాలాంధ్ర-చిలకలూరిపేట : ట్రూ అప్ సర్దుబాటు చార్జీలు వసూలు నిలిపివేయాలని, విద్యుత్ చార్జీలను ఉపసంహరించుకోవాలని అఖిలపక్ష రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. విద్యుత్ చార్జీలను ఉపసంహరించుకోవాలని కోరుతూ అఖిలపక్ష రాజకీయ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా ధర్నా నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం వచ్చాక కార్పొరేట్లకు జేబులు నింపుతూ విద్యుత్‌చార్జీలతో ప్రజలపై భారం మోపుతోందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్‌ను పేదలకు దూరం చేస్తున్నాయని ఆరోపించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన చీకటి జీవోలు జగన్ అమలుచేస్తూ వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్ ఏర్పాటు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వాలు ఉచిత విద్యుత్ పథకాన్ని నీరుగార్చి వ్యవసాయ రంగాన్ని తీవ్రమైన సంక్షోభంలోకి నెట్టివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సామాన్య పేద, మధ్యతరగతి ప్రజల నడ్డివిరుస్తున్న విద్యుత్ ఛార్జీల పెంపుదలను ప్రజలు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. సర్దుబాటు చార్జీల వసూలు నిలిపివేయాలని, విద్యుత్ రంగ ప్రైవేటీకరణను ప్రభుత్వాలు విరమించాలని, వ్యవసాయానికి విద్యుత్ మీటర్లు పెట్టవద్దని, స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని కార్పొరేట్ సమస్యలతో చేసుకున్న అడ్డుగోలు విద్యుత్ ఒప్పందాలు రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమానికి అఖిలపక్ష రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల కన్వీనర్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు ఎం.రాధాకృష్ణ అధ్యక్షత వహించగా, సీపీఎం సల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్, సీపీఐ ఏరియా కార్యదర్శి నాగబైరు సుబ్బాయమ్మ, టీడీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి షేక్ జరినా సుల్తానా, సీపీఎం పట్టణ కార్యదర్శి పేరుబోయిన వెంకటేశ్వర్లు, లోక్‌సత్తా నాయకులు మాదాసు భానుప్రసాద్, నవతరం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రావు సుబ్రమణ్యం, జనసేనా నాయకులు తోట రాజారమేష్, సీమాంధ్ర సాధన సమితి అధ్యక్షుడు షేక్ అల్లాబక్షు, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు అడపా మోహన్, ఏపీ రైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి బాబురావు, ఏపీ మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, నాయకులు బొంతా భగత్ సింగ్, లలిత కుమారి, సాతులూరి బాబు, లూథర్, బొంతా శేషయ్య, చౌటుపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాచర్ల శారమ్మ, వందనం ఉద్యోగ విరమణ సభ

విశాలాంధ్ర-వినుకొండ: మాచర్ల శారమ్మ, వందనం గార్ల పదవీ విరమణ సందర్భంగా శుక్ర వారం జరిగిన సభలో బాప్టిస్ట్ చర్చి ఫాదర్ ఫిలిప్పు ప్రార్థన చేసి ప్రసంగం చేస్తూ ఆమె శేష జీవితంలో కూడా ప్రభువును నమ్ముకుని ప్రజాసేవలో నిమగ్నం కావాలని ఆయన కోరారు. స్థానిక శివయ్య భవన్లో జరిగిన వారి సన్మాన సభకు సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా ఐ.సి.డి.ఎస్ వినుకొండ ప్రాజెక్ట్‌లో అంగన్వాడీ టీచర్‌గా ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయురాలుగా అనేక మంది అధికారుల, ప్రజల మన్ననలు పొందిన సోదరి శారమ్మ పదవి విరమణ సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ అన్నారు. ఉద్యోగాన్ని తన ధర్మంగా సక్రమంగా ఎలాంటి తప్పిదాలు జరగకుండా నిర్వర్తించిన ఆమె తోటి మహిళ అంగన్వాడీ టీచర్ల సమ స్యలపై అనేక ఉద్యమాలలో పాల్గొని ఏఐటీయూసీ నాయ కురాలుగా అనేక సమస్యల పరిష్కారంలో ముందుండి పరిష్కరించారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రిటైర్ అయిన శారమ్మ రాబోయే రోజుల్లో అంగన్వాడీ టీచర్ల సమస్యలతో పాటు మహిళా సంఘం సమస్యలపై కూడా పనిచేయాలని ఆయన కోరారు. సీపీఐ సీనియర్ నాయకులు న్యాయవాది పీజే లూకా మాట్లాడుతూ రాయ బారం వందనం మాచర్ల శారమ్మల దాంపత్య జీవితం అన్యోన్యమైనదని వారి కుటుంబం అంతా వామపక్ష భావాలు కలిగి కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం పట్ల ప్రేమాభిమానాలు కలిగి ఉండేవారని సేవా తత్పరత వారి కుటుంబానికి తోడై ఉంటుందని శేష జీవితం కూడా వారు ప్రజాసేవలో కమ్యూనిస్టు పార్టీ ఆశయ సాధనలో పని చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంకా ఈ సభలో వినుకొండ ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ అనురాధ, సూపర్వైజర్ మరియ కుమారి, సీపీఐ నాయకులు సంద్రపాటి సైదా, పటాన్ లాల్ ఖాన్, ఉలవలపూడి రాము, పిన్నబోయిన వెంకటేశ్వర్లు, కే మల్లి, పొట్లూరి వెంకటేశ్వర్లు, చాట్ల రామయ్య, ఎం.కుమారి, బేతం శ్యాం ప్రసాద్, ఆర్ శేషయ్య, జి ప్రేమనాథ్ ప్రకాష్, జి.ఆసి. వరప్రసాద్, ఆర్.రాజేంద్రప్రసాద్, విజయ, రత్నం, రూబెన్, దోరతి సమాధానం, కె ప్రదీప్,కే ప్రనిల్, మాచర్ల మోహన్ అండ్ బ్రదర్స్, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు ఆయాలు తదితరులు పాల్గొని పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా మహా రుద్రాభిషేకం, భస్మాభిషేకం

విశాలాంధ్ర-వినుకొండ: తొలి ఏకాదశి పండుగ సందర్భంగా వినుకొండ శివసేవకుల ఆధ్వర్యంలో పట్టణంలోని రామలింగేశ్వర స్వామి ఘాట్ రోడ్డు సమీపంలో లోకకళ్యాణార్థం వినుకొండ ప్రాంత ప్రజలు సుఖ సంతోషాలతో పాడిపంటలతో ఆనందంగా ఉండాలని కోరుతూ గురువారం రాత్రి మహా రుద్రాభిషేకం, భస్మాభిషేకం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని గుంటూరుకు చెందిన జ్ఞాన ప్రసన్న బాబా అమ్మ చారిటబుల్ ట్రస్ట్ వారు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంటూరు దగ్గరలో ఉన్న వేమవరంలో కోటిలింగాల మహా క్షేత్రం నిర్మాణం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం వినుకొండలో జరగటం చాలా ఆనందదాయకం అని తెలిపారు. శివసేవకులైన మేడం రమేష్, అప్ప రాజు, పవన్ కుమార్, బొల్లా రమేష్, పూరేటి పేరయ్య, షేక్ మీరావలి, కొమ్మ వీరాంజి, ఎండ్లూరి వీరయ్య, ఆర్టీసీ డ్రైవర్ రామిరెడ్డి, గోపాల్, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి..

విశాలాంధ్ర-వినుకొండ: పట్టణంలోని మార్కాపురం రోడ్డులో గుంటూరు కర్నూలు జాతీయ రహదారిపై శుక్రవారం తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు సంఘటనలో ఈపూరు మండలం అగ్నిగుండాల గ్రామానికి చెందిన మీరావలికి తీవ్ర గాయాలయ్యాయి. 108 సహాయంతో వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తుండగా మార్గమధ్యంలో నరసరావుపేట ఉప్పలపాడు వద్ద మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. మృతుడు మీరావలికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ సంఘటనపై పట్టణ సీఐ సాంబశివరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పేదలకు అన్నదానం

విశాలాంధ్ర-వినుకొండ: వినుకొండ కట్ట క్రిందబజార్ నందుగల బొల్లావెంకటకోటయ్య సత్యవతిఫౌండేషన్ ఆఫీస్ వద్ద శుక్రవారం పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముంద్రు చంద్రమోహన్, మద్ది శ్రీను, నర్రా శ్రీను ప్రసంగిస్తూ మా మిత్రులు బొల్లాశ్రీనివాసరావు, బొల్లారమేష్ బాబు, ఫౌండేషన్ ద్వారా పేదలకు ప్రతి శుక్రవారం పేదలకు అన్నదానం చేయటం చాలామంచి కార్యక్రమమని కొనియాడారు. అన్నం పరబ్రమ్మ స్వరూపమని, పేదలకు అన్నదానం చేయటం అందరికి సాధ్యమయ్యే పనికాదని ఐనా మా మిత్రులు పేదలకు అన్నదానం చేయటం మాకు ఆనందంగా వుందని, మేము కూడా ఫౌండేషన్‌కు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు బొల్లాశ్రీనివాసరావు, అధ్యక్షులు బొల్లా రమేష్ బాబు, యలవర్తి శ్రీనివాసరావు, శ్రీకాంత్, శివయాదవ్, పి.పోతురాజు, నరేంద్ర, లింగా శ్రీను, నాగరాజు, బ్రమ్మమ్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలపై సమీక్ష

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: సీఆర్డీఏ పరిధిలోని జగనన్న లే ఔట్లలోని ఇళ్ల నిర్మాణాలపై జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, హౌసింగ్ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మీ షా, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ శివప్రసాద్, సంయుక్త కలెక్టర్ రాజ కుమారి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ లే ఔట్ల ప్రత్యేక అధికారులు, సీఆర్డీఏ చీఫ్ ఇంజనీర్లు, హౌసింగ్ ఇంజనీర్లు, కాంట్రాక్టర్లతో కలక్టరేట్ లోని వీసీ హాల్‌లో శుక్రవారం సాయంత్రం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీఆర్డీఏ పరిధిలోని 25 జగనన్న లే ఔట్లలో గృహ నిర్మాణ కార్యక్రమంపై ఇంతటి క్రితం సమావేశం నిర్వహించి చేపట్టవలసిన పనులపై అధికారులకు సూచనలు జారీ చేయడం జరిగిందని వివరించారు. హౌసింగ్ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మీ షా మాట్లాడుతూ లే ఔట్ల నిర్మాణ పనులు సకాలంలో ప్రారంభించి గడువు లోపు పూర్తి చేయాలన్నారు. లే ఔట్ల నిర్మాణాలకు సంబంధించిన బిల్లులు చెల్లింపుకు ప్రభుత్వం అవసరమైనన్ని నిధులు కేటాయించినందున, బిల్లుల చెల్లింపు విషయంలో ఎలాంటి సందిగ్ధత పడవలసిన అవసరం లేదని వివరించారు. లే ఔట్ల వద్దే సిమెంట్ ఇటుకల తయారీ చేపట్టినట్లైతే పనులు సకాలంలో పూర్తి చేసే ఆస్కారం వుంటుందన్నారు. కాంట్రాక్టర్లు ప్రణాళిక ప్రకారం ఇందుకు అవసరమైన నిర్మాణ సామాగ్రితో పాటు మ్యాన్ పవర్ ను ముందుగానే సిద్ధం చేసుకొని పనులకు ఎక్కడా అంతరాయం ఏర్పడకుండా సాఫీగా సకాలంలో పూర్తి చేసేందుకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో డీఆర్ఓ చంద్ర శేఖర రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకట రామిరెడ్డి, హౌసింగ్ పీడీ వేణుగోపాల్, ఆర్డీఓ ప్రభాకర రెడ్డి, గ్రౌండ్ వాటర్ డీడీ వందనం, పీడీ డీఆర్డీఏ హరిహరనాథ్, సోషల్ వెల్ఫేర్ డీడీ మధుసూధన రావు, యంటీయంసీ కమిషనర్ శారద, సీఆర్డీఏ, హౌసింగ్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

నగరపాలక సంస్థలో గ్రీవెన్స్ నిర్వహించాలి

విశాలాంధ్ర-గుంటూరు : నగరపాలక సంస్థలో గ్రీవెన్స్ నిర్వహించాలని ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ ఇంజనీరింగ్-టౌన్ ప్లానింగ్ అండ్ శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఈదులమూడి మధుబాబు ఒక ప్రకటనలో కోరారు. అని ప్రభుత్వ శాఖలలో, ప్రభుత్వ రంగ సంస్థలలో నెలలో 3వ శుక్రవారం ఉద్యోగులు, కార్మికుల సమస్యలపై గ్రీవెన్స్ నిర్వహించాలని జీఓ ఆర్టీ నెం.1233 ద్వారా చీఫ్ సెక్రటరీ జవహర్ ఆదేశాలు జారీ చేశారని, కానీ ఈ ఆదేశాల వలన అన్ని శాఖలకు సంబంధించిన ఉద్యోగులు, కార్మికులు కలెక్టర్ల వద్దకు, వెలగపూడి సచివాలయానికి వెళ్ళి సమస్యలు చెప్పుకుని పరిష్కరించుకునేందుకు వీలు కాదని చెప్పారు. అందువలన ఏ శాఖలో ఎక్కడ విధులు నిర్వహిస్తున్నారో అక్కడే గ్రీవెన్స్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ గ్రీవెన్స్‌లో వచ్చే ఫిర్యాదులను కూడా 'జగనన్నకు చెబుదాం' అనే పోర్టల్‌లో నమోదు చేసి ప్రభుత్వానికి పంపాలన్నారు. స్థానికంగా పరిష్కరించే సమస్యలు, ఫిర్యాదులు అయితే స్థానికంగానే పరిష్కరించాలని కోరారు. గతంలో నగరపాలక సంస్థలో కమిషనర్‌గా నిషాంత్ కుమార్ ప్రతి గురువారం ఉద్యోగులకు, కార్మికులకు గ్రీవెన్స్ నిర్వహించి వారి సమస్యలను, ఫిర్యాదులను వెంటనే పరిష్కరించారని, ఆ తరువాత కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన కీర్తి చేకూరి అదే పద్ధతిని కొంతకాలం కొనసాగించి ఆ తరువాత గ్రీవెన్స్ నిర్వహించడం ఆపివేశారన్నారు. ప్రభుత్వం జారీ చేసిన ఈ ఆదేశాలు ప్రకారమైనా ఇకనుంచి నగరపాలక సంస్థలో గ్రీవెన్స్ నిర్వహించాలని కోరారు.

తెలుగు సాహితీవనంలో ఓ చెరగని ముద్ర ముళ్ళపూడి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తెలుగు సాహితీ వనంలో ఎన్నో సజీవ పాత్రలు సృష్టించి ఓ చెరగని ముద్రగా నిల్చిన ముళ్ళపూడి వెంకటరమణ తెలుగువారి మదిలో ఎప్పుడూ చిరస్మరణీయులని ప్రముఖ మధుమేహ వ్యాధి నిపుణులు, హాస్య ప్రియులు డాక్టర్ వీవీ రామ్‌కుమార్ కొనియాడారు. ముళ్ళపూడి వెంకటరమణ జయంతి సందర్భంగా స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో ముళ్ళపూడి జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముళ్ళపూడి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ రామ్‌కుమార్ మాట్లాడుతూ సున్నిత హాస్యం, సునిశిత వ్యంగ్యం ముళ్ళపూడి సొంతమన్నారు. ఆయన గొప్ప హాస్య కథారచయిత, విమర్శకుడు, వ్యాసకర్త, అనువాదకుడని అన్నారు. ముళ్ళపూడి అంటేనే పదహారణాల తెలుగువాడి నుడికారం కళ్ళెదుట నిలుస్తుందన్నారు. ప్రముఖ మెజీషియన్ ఆర్ఎల్ ప్రసాద్ మాట్లాడుతూ బుడుగు పాత్రతో ముళ్ళపూడి పేరు చిరస్థాయిగా నిలిచిపోయిందని, బాపూతో కలిసి రమణ చేసిన సినిమాలు ఆణిముత్యాల్లా తెలుగు ప్రేక్షకులను అలరించాయన్నారు. ఈ కార్యక్రమంలో శివరామిరెడ్డి, వెంకటేశ్వర్లు, రాజశేఖర్, పోతురాజు, నారాయణ తదితరులు ముళ్లపూడి సినిమాల్లోని పాటలు ఆలపించారు.

నూరు శాతం ఇంటింట చెత్త సేకరణ జరగాలి : కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: గుంటూరు నగరంలో సచివాలయాల వారీగా అందుబాటులోకి ఈ-ఆటోలు వచ్చినందున నూరు శాతం ఇంటింటి చెత్త సేకరణ జరగాలని, క్లస్టర్, హెూం కంపోస్ట్ తయారికి కార్యదర్శులు ప్రజల్లో అవగాహన కల్గించాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశించారు. శుక్రవారం నగర కమిషనర్, స్థానిక శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఇంజినీరింగ్ అధికారులు, ప్రజారోగ్య విభాగ శానిటరీ ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులతో నగరంలో పారిశుధ్య పనులు, ఇంటింటి చెత్త సేకరణ, తరలింపులపై అసిస్టెంట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ప్రతి వార్డ్ సచివాలయం పరిధిలో ప్రతి ఇంటి నుండి వ్యర్థాలను తడిపొడిగా విభజన చేసే తీసుకోవాలని, ఈ-ఆటోలు సచివాలయం పరిధిలో రూట్ మ్యాప్ ప్రకారం చెత్త సేకరణ చేయాలన్నారు. ఈ-ఆటోలకు ఏర్పాటు చేసిన జిపిఎస్, సిసి కెమెరాల రిపోర్ట్‌ను రోజువారీ నివేదిక ఇవ్వాలని వెహికిల్ షెడ్ ఏ.ఈ.ని ఆదేశించారు. శానిటేషన్ కార్యదర్శులు ప్రజలకు హెూం కంపోస్ట్ తయారి ప్రాధాన్యత, తయారి విధానంపై అవగాహన కల్గించాలన్నారు. డిప్యూటీ కమిషనర్, ఎంహెచ్ఓ, ఎస్.ఎస్.లు ప్రతి రోజు వార్డ్ ల్లో ఆకస్మిక తనిఖీలు చేసి, పారిశుధ్య మెరుగుకు చర్యలు తీసుకోవాలని, క్షేత్ర స్థాయిలో నిర్లక్ష్యంగా ఉండే వారి పై చర్యలకు సిఫార్స్ చేయాలని ఆదేశించారు. శానిటేషన్ కార్యదర్శులతో కమిషనర్ ప్రత్యేకంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం జిఓఆర్.టి.నం.423 జారీ చేసిందని, సదరు జిఓ ప్రకారం ప్రతి కార్యదర్శి నిర్దేశిత విధి విదానాల మేరకు విధులు చేపట్టాలని స్పష్టం చేశారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, ఎస్.ఈ. భాస్కర్, డిప్యూటీ కమిషనర్ రవీంద్ర, ఎం.హెచ్.ఓ. డాక్టర్ భాను ప్రకాష్, బయాలజిస్ట్ మధుసూధన్, ఈ.ఈ.లు, యస్.యస్.లు శానిటరీ ఇన్స్పెక్టర్ లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీల పెంపును వ్యతిరేకిస్తూ నిరసన

విశాలాంధ్ర-పెదకూరపాడు : రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్తు చార్జీలు పెంచడానికి ప్రజ లపై మోపుతున్న భారాలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నామని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ చార్జీలు పెంపుదలను వ్యతిరేకిస్తూ శుక్రవారం సీపీఐ, సీపీఎం రాష్ట్ర సమితి పిలుపుమేరకు పెదకూరపాడులో విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు భారాన్ని ప్రజలపై మోపమని ఎన్నికల ముందు హామీ ఇచ్చారని, కానీ నేడు విద్యుత్ బిల్లులో అదనంగా చార్జీలు వేసి వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. కేసుల భయంతో జగన్‌మోహన్ రెడ్డి ప్రశ్నించలేకపోతు న్నారని అన్నారు. విద్యుత్తు తక్కువ ధరకే దొరుకుతున్న మార్కెట్లో అధిక ధరకు కొనుగోలు చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్రం తీసుకొచ్చే సంస్కరణల వల్ల పెట్రోల్‌చ డీజిల్ చార్జీలు రోజువారి ఎలా వడ్డిస్తున్నారో విద్యుత్ చార్జీలు కూడా అలానే ప్రభావం ఉంటుందన్నారు. ప్రజలకు తెలియకుండానే స్మార్ట్ మీటర్ల పేరుతో వేల కోట్ల భారం మోపుతున్నారని అన్నారు. ప్రజల కళ్ళుగప్పి సర్దుబాటు చార్జీల పేరుతో జనం నెత్తిన తాజాగా రూ.6 వేల కోట్ల భారం వేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు రత్నబాబు, ప్రసాదు, ఏసోబు, శేఖర్, ముఠా కార్మి కులు ప్రసాద్, నాగేశ్వరరావు, పేతురు ఏడుకొండలు, కుమార్ రాజు, మరియదాసు, అంకమయ్య తదితరులు పాల్గొని వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని విద్యుత్ శాఖ అధికారికి అందజేశారు.

అచ్చంపేట: పెంచిన విద్యుత్ చార్జీలు ఉపసోహించుకో వాలని పెదకూరపాడు నియో జకవర్గ సిపిఐ కార్యవర్గ సభ్యులు పున్న

కోటేశ్వరరావు అన్నారు. మండల కేంద్రమైన అచ్చంపేటలో శుక్రవారం సిపిఐ, సిపిఎం పిలుపులో భాగంగా విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద సిపిఐ ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి ఏ మధు బాబు, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, సూర్యనారాయణ, వెంకట నరసయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కంది పంట సాగు చేయండి

విశాలాంధ్ర-రాజుపాలెం : రాజుపాలెం మండలం గణపవరం గ్రామంలో జాతీయ ఆహార భద్రతా మిషన్ పథకం క్రింద కంది పంట సాగు, చిరు దాన్యాల సాగు విస్తీర్ణం పెంపుపై అవగాహన కార్యక్రమానికి విచ్చేసిన పల్నాడు జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ రైతులు అందరూ ప్రత్తి పంటకు ప్రత్యామ్నాయంగా కంది పంటను ప్రధాన పంటగా, అంతర పంటగా వరి, ప్రత్తి, మిరప గట్ల మీద కూడా కంది పంటను సాగు చేసి ప్రోత్సహించినట్లయితే తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడిని సాధించి రైతులు ఎక్కువ ఆధాయాన్ని పొందవచ్చునని అన్నారు. ప్రస్తుతం కంది పంటకు ప్రభుత్వం మంచి మద్దతు ధర ప్రకటించినందున రైతుకు ఎక్కువ నికర ఆదాయాన్ని పొందవచ్చునని రైతు పండించిన కంది పంటను ప్రభుత్వం కొనుగోలు చేసి రైతుకు నష్టం లేకుండా చేయటం జరుగుతుందని తెలిపారు. రైతులందరూ తమకు ఉన్న కొంత భూమిలో మంచి పోషక విలువలు అందిస్తున్నటువంటి చిరుధాన్యాలైన రాగులు, కొర్రలు, సామలు, వారిగలు సాగు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్రోసూరు సహాయ వ్యవసాయ సంచాలకులు వి.హనుమంతరావు, ఎంపీపీ రాజేశ్వరి చంద్రమౌళి, మండల వ్యవసాయ అధికారి పి.వెంకట నర్సయ్య, గ్రామ సర్పంచ్ వి.నాగ మల్లేశ్వరరావు, ఎంపీటీసీ మంచు నందనం, డైరెక్టర్ బి.వెంకటేశ్వర్లు, బుల్లి బాబు, గ్రామ వ్యవసాయ సహాయకురాలు కె.సునీలా కుమారి తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ మృతి

విశాలాంధ్ర-రొంపిచర్ల: వేగంగా వస్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడి డ్రైవర్ మృతి చెందిన సంఘటన మండలంలోని మునమాక గ్రామంలో శుక్రవారం జరిగింది. దీనికి సంబంధించి గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆ గ్రామానికి చెందిన షేక్ కరీంసా (28) ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. ఆ గ్రామానికి చెందిన రైతుల పొలాలను ట్రాక్టర్ తో దున్ని ఇంటికి వస్తున్నారు. ఈ క్రమంలో గ్రామంలో గల కొండకావూరు కాలువ మేజర్ వద్దకు రాగానే అదుపుతప్పి కాలువలో దూసుకుపోయి బోల్తా పడింది. ట్రాక్టర్ నడుపుతున్న డ్రైవర్ కరీంసాపై ట్రాక్టర్ పడ్డటంతో ఊపిరాడక అక్కడక్కడికే మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు అధిక సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. కాగా మృతుడికి భార్య, ఒక్క కుమారుడు, ఒక్క కుమార్తె ఉన్నారు. మృతదేహం వద్ద కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ సంఘటనతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

రేపు రైల్‌పేటలో తాగునీటి సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జులై 2వ తేదీ ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు రైల్ పేటలోని పలు ప్రాంతాల్లో త్రాగునీటి సరఫరా నిలిచిపోతుందని నగర కమిషనర్ కీర్తి చేకూరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంగం జాగర్లమూడి నుండి వచ్చే పైప్ లైన్ వెంకటాద్రిపేట జంక్షన్ వద్ద లీకు ఏర్పడిందని, సదరు లీకు మరమ్మతులను ఆదివారం ఉదయం సరఫరా అనంతరం ఇంజినీరింగ్ అధికారులు చేపడతారన్నారు. మరమత్తు పనుల వలన ఆదివారం ఉదయం 9 నుండి మధ్యహ్నం 1 గంట వరకు నాజ్ సెంటర్ పరిధిలోని రైల్ పేటలో త్రాగునీటి సరఫరా ఉండదని తెలిపారు. మధ్యాహ్నం సమయానికి పనులు పూర్తి చేసి సాయం త్రం నుండి యధా విధిగా సరఫరా జరుగుతుందని తెలిపారు. ప్రజలు సదరు అంశాన్ని గమనించి తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకొని, సహకరించాలని కోరారు.

పాస్‌పోర్ట్ పోయినది

పల్నాడు జిల్లా శావల్యాపురం మండలం పొట్లూరు గ్రామానికి చెందిన **గడిపూడి సాయి** అను నేను జూన్ 22వ తేదిన బస్సులో పొట్లూరు (కృష్ణాపురం) నుండి శావల్యాపురం వస్తుండగా మార్గమధ్యంలో మా కుమారుడైన **గడిపూడి భవ తారక్** కి చెందిన **W4984781** అను నెంబరు గల ఒరిజినల్ పాస్ పోర్ట్ పోయినది. ఎవరికైనా దొరికినచో మాకు తెలియపరచగలరని కోరుచున్నాము. మా సెల్ నెంబర్ **9010683672**

పాస్‌పోర్ట్ పోయినది

పల్నాడు జిల్లా శావల్యాపురం మండలం పొట్లూరు గ్రామానికి చెందిన **గడిపూడి అనూష** అను నేను జూన్ 22వ తేదిన బస్సులో పొట్లూరు (కృష్ణా పురం) నుండి శావల్యాపురం వస్తుండగా మార్గ మధ్యంలో **V3151010** అను నెంబరు గల ఒరిజినల్ పాస్ పోర్ట్ పోయినది. ఎవరికైనా దొరికినచో మాకు సమాచారం తెలియ పరచగలరని కోరుచున్నాము. మా సెల్ నెంబర్ **9010683672**

పాస్‌పోర్ట్ పోయినది

పల్నాడు జిల్లా శావల్యాపురం మండలం పొట్లూరు గ్రామానికి చెందిన **గడిపూడి సాయి** అను నేను జూన్ 22వ తేదిన బస్సులో పొట్లూరు (కృష్ణా పురం) నుండి శావల్యాపురం వస్తుండగా మార్గ మధ్యంలో **U6299062** అను నెంబరు గల ఒరిజినల్ పాస్ పోర్ట్ పోయినది. ఎవరికైనా దొరికినచో మాకు సమాచారం తెలియపరచగలరని కోరుచున్నాము. మా సెల్ నెంబర్ **9010683672**

పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహకాలు

విశాలాంధ్ర-పర్చూరు: ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు రాయితీతో ప్రోత్సాకాలు అందిస్తుందని డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ బి.అర్జునరావు తెలిపారు. వైఎస్సార్ వెలుగు కార్యాలయంలో శుక్రవారం సామాజిక సమన్వయకర్తలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల స్థాపనలో మహిళలకు ప్రాధాన్యం ఉంటుందని, వారికి బ్యాంకు రుణంతో పాటు 35 శాతం రాయితీ వర్తిస్తుందని తెలిపారు. జిల్లాలోని 25 మండలాలలో 7 వేల మందికి యూనిట్లు మంజూరు చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. మండలానికి కనీసం 100 నుండి 300 మంది లబ్ధిదారులను ఎంపిక చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పీడీ తెలిపారు. పరిశ్రమ స్థాయిని బట్టి బ్యాంకు నుండి రుణం రూ.2 నుండి 50 లక్షలు వరకు పొందవచ్చునని తెలిపారు. లబ్ధిదారులు 5 నుండి 20 శాతం వరకు చెల్లించాలని, 36 వాయిదాలు సక్రమంగా చెల్లిస్తే రాయితీ సొమ్ము జమ అవుతుందని తెలిపారు. వీరివెంట పరిశ్రమల అధికారి సురేంద్రబాబు, ఏపీఎం వి.లాజరు ఉన్నారు.

రైతుల దీక్షకు సంఘీభావం

విశాలాంధ్ర-పర్చూరు: గుంటూరు ఛానల్ పర్చూరు వరకు పొడిగించాలని గుంటూరు కలెక్టర్ కార్యాలయం వద్ద రైతు సంఘం చేస్తున్న నిరసన దీక్షకు శుక్రవారం పర్చూరు రైతులు సంఘీభావం తెలిపారు. ఒగ్గిశెట్టి నరసింహం, గడ్డిపాటి శ్రీనివాసరావు, కోటా హరిప్రసాద్, తులసి బిక్షాలు, నాగు, సీతారామయ్య, నాగరాజు, ఆంజనేయులు, పోతురాజు ఉన్నారు.

అధిక ధరలకు అమ్మితే చర్యలు

విశాలాంధ్ర-పర్చూరు: డీలర్లు ఎరువులు, విత్తనాలు, పురుగు మందులను ఎంఆర్పీలకే అమ్మాలని బాపట్ల జిల్లా వ్యవసాయ అధికారి అబ్దుల్ సత్తార్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పర్చూరు డివిజన్ పరిధిలోని పర్చూరు, ఇంకొల్లు, కారంచేడు, యద్దనపూడి మండలాలలోని డీలర్లకు ఏడీఏ నాగభైరు మోహనరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. డీఏఓ అబ్దుల్ సత్తార్ మాట్లాడుతూ డీలర్లు లైసెన్సులు కలిగి ఉండాలని, వాటిని షాపులలో ప్రదర్శించాలని తెలిపారు. రైతులకు అర్ధమయ్యే రీతిలో షాపులలో బోర్డుపై ధరల పట్టిక ఉంచాలని, ప్రతి డీలరు స్టాక్ నివేదికలు అందించాలని, అధికారుల అనుమతి తీసుకున్న తర్వాత ఎరువులు అమ్మాలని డీఏఓ అబ్దుల్ సత్తార్ తెలిపారు. సమావేశంలో సహాయ వ్యవసాయ సంచాలకులు నాగభైరు మోహనరావు, మండల వ్యవసాయ అధికారులు రామ్మోహనరెడ్డి, వేణుగోపాల్, సుధీర్‌బాబు, సమర్‌నాథ్, డీఏఓ కార్యలయ ఏఓ తిరుమలరావు ఉన్నారు.

సమస్యల పరిష్కారం కోసం నేను సైతం...

విశాలాంధ్ర - కర్లపాలెం : ప్రజలు తమ ఓటుతో నన్ను ఎన్నుకున్నారని ఏ సమస్య వచ్చిన సమయమేదైన పరిష్కారం చేయటమే తన బాధ్యత అని నల్లమోతువారిపాలెం ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు తెలిపారు. నల్లమోతువారిపాలెం గ్రామంలో వీధిలైట్ల సమస్య ఉందని గ్రామస్తులు తెలపటంతో తాండ్ర వెంటనే వీధిలైట్లను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ తనకు ఓట్లు వేసి భారీ మెజారిటీ తో గెలిపించిన ప్రజల కోసం ఎంతటి కష్టాన్నైనా భరిస్తానని అంతే కాకుండా ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తూ ప్రజలకు సేవ చేయాలని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని సమస్య ఏదైన పరిష్కరించేందుకు నా వంతుగా కృషి చేస్తానని తెలిపారు.

ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైనది..

విశాలాంధ్ర - యద్దనపూడి: అన్ని వృత్తులలో కెల్లా ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైనదని ఎంఈఓ సుబ్రహ్మణ్యేశ్వర రావు అన్నారు. మండలంలోని గన్నవరం ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు చెరుకూరి నాగేశ్వరరావు స్వచ్ఛంద ఉద్యోగ విరమణ సందర్భంగా నాగేశ్వరరావు దంపతులను పాఠశాలలో ఎంఈఓ, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఎంఈఓ మాట్లాడుతూ 36 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న నాగేశ్వరరావు ఆదర్శవంతంగా పనిచేశాడన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యబోధనలను అందించారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రావి శ్రీనివాసరావు, కే.వెంకటనారాయణ, జి.శ్రీనివాసరావు, ఈశ్వరప్రసాద్, శ్రీరామ్మూర్తి, ఏ.శ్రీనివాసరావు, లింగారావు, రిటైర్ ఎంఈఓ రామాంజనేయులు, చెరుకూరి అంజిబాబు, ఇంటూరి ఆంజనేయులు, వేణుబాబు మార్టూరు యద్దనపూడి మండలంలోని పలువురు ఉపాధ్యాయిని ఉపాధ్యా యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'పై అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర-పర్చూరు: జగనన్న సురక్ష పథకంపై అవగాహన కలిగించాలని వైసీపీ మండల కన్వీనర్లు తెలిపారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గ స్థాయి సమావేశం జరిగింది. పర్చూరు వైసీపీ మండల కన్వీనర్ కటారి అప్పారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వైసీపీ ప్రతినిధులు మాట్లాడుతూ పారదర్శకంగా పథకాలు అమలవుతున్నాయని, పథకాలు పొందని అర్హులు ఉయితే జగనన్న సురక్ష పథకంకు దరఖస్తు చేయాలని వారు కోరారు. గ్రామస్థాయి నుండి లబ్ధిదారులను గుర్తించాలని వారు కోరారు. సురక్ష పథకంను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో మండల కన్వీనర్లు బండారు ప్రభాకరరావు, కాలేషావలి, జేసీఎస్ మండల కన్వీనర్ ముప్పాళ్ళ రాఘవయ్య, నాయకులు బాబునాయక్, మల్లా శ్రీనివాసరావు, బూసిరెడ్డి, రాజానాయక్, నరిశెట్టి విపిన్‌బాబు, ప్రజాప్రతనిధులు పాల్గొన్నారు.

దళిత కౌలు రైతుపై హత్యాయత్నం కేసులో నిందితుల అరెస్ట్

విశాలాంధ్ర - బాపట్ల : మండలంలోని చుండూరుపల్లి గ్రామంలో ఈనెల 22వ తారీఖున దళిత కౌలురైతుపై జరిగిన హత్యాయత్నం కేసులో నిందితులను అరెస్టు చేసినట్లు డీఎస్పీ వెంకటేశులు తెలిపారు. బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం డీఎస్పీ విలేకర్ల సమావేశం నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ చుండూరుపల్లి గ్రామానికి చెందిన కౌలు రైతు మెరుగుమోలు సతీష్‌బాబు అతని భార్య రాహేలును పొలంలో పనిచేసుకుంటుండగా అదేగ్రామానికి చెందిన జాస్తి అంకమ్మచౌదరి, జాస్తి నాగదినేష్, జాస్తి సుజాత, జాస్తి నాగమణి,కొచ్చర్ల బెనర్జీలను కౌలురైతు సతీష్‌బాబు అతని భార్య రాహేలును కులం పేరుతో దూషించి మారణాయుదాలతో దాడి చేసినట్లు తెలిపారు. కుటుంబంలో అన్నదమ్ముల మధ్య ఉన్న భూ తగాదా వల్ల తల్లి, పెద్ద కుమారుడు కలిసి రెండవ కుమారుడుపై ఉన్న కక్షతో అతని పొలం కౌలుకు సాగు చేస్తున్న సతీష్‌బాబు, రాహేలుపై దాడి చేశారని తెలిపారు. నిందితుల వద్ద ఉన్న రెండు కత్తులను, రెండు మోటార్ సైకిల్‌లను, ఫిర్యాదికి చెందిన ఒక ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నామని డిఎస్పి తెలిపారు. రూరల్ సిఐ వేణుగోపాల్ రెడ్డి, ఎస్సై వెంకట ప్రసాద్ సిబ్బందిని డీఎస్పీ టి. వెంకటేశ్వర్లు అభినందించారు.

విద్యుత్తు చార్జీలు తగ్గించకుంటే ప్రజాగ్రహం తప్పదు

సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ

విశాలాంధ్ర - బాపట్ల : విద్యుత్తు చార్జీలు తగ్గించకుంటే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ తెలిపారు. సీపీఐ రాష్ట్ర పిలుపు మేరకు జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ సూచనలతో బాపట్ల జిల్లాలో విద్యుత్తు చార్జీలు పెంపుపై సీపీఐ నాయకులు సబ్‌స్టేషన్‌ల వద్ద శుక్రవారం నిరసన కార్యక్రమాలు నిర్వహించి నినాదాలు చేశారు. బాపట్ల పట్టణంలోని విలియంబూత్ జూనియర్ కాలేజి ఎదుగా ఉన్న విద్యుత్తు సబ్ స్టేషన్ వద్ద సింగరకొండ నేతృత్వంలో సీపీఐ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం విద్యుత్తు డీఈ కార్యాలయంలోని జేఏఓ శ్రీనివాసరావుకు కరెంటు చార్జీలు తగ్గించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సింగరకొండ మాట్లాడుతు రాష్ట్రంలో వైసీపీ అధికారం చేపట్టిన నాటి నుంచి నేటి వరకు ఎనిమిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచారని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యుత్ సంస్కరణలకు తలొగ్గి పేద ప్రజలను ఇబ్బందులు పెట్టె ఆలోచనలు మానుకోవాలన్నారు. ట్రూఅప్ చార్జీలు తక్షణమే రద్దు చేయాలని,స్మార్ట్ మీటర్ల బిగించే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలన్నారు. ఇప్పటికే నిత్యా వసరాలు, గ్యాస్ రేట్లు ఆకాశాన్ని తాకాయని ఎప్పుడో వాడిన విద్యుత్‌కి ఇప్పుడు చార్జీలు వేస్తామని ప్రజల నడ్డి విరిచే ఆలోచనలు ప్రభుత్వం మానుకోవాలని తెలిపారు. ఆదాని మేలు కోసం రాష్ట్ర ప్రజల చెమటను రక్తంగా మార్చవద్దని, ఇప్పటికైనా ప్రజల మేలు కోసం పనిచేయాలని లేదంటే రాబోయే ఎన్నికలలో ప్రజాగ్రహానికి గురికాక తప్పదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సీనియర్ నాయకులు మామిడి బత్తుల అశోక్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు షేక్ షబ్బీర్,షేక్ జిలాని, యేసు రత్నం తదితరులు పాల్గొన్నారు.

ప్రజల్ని ఇబ్బందులు పెట్టే ఆలోచనలు మానాలి: బత్తుల

విశాలాంధ్ర - చీరాల : రాష్ట్రంలో వైసీపీ అధికారం చేపట్టిన నాటి నుంచి నేటి వరకు ఎనిమిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచారని,కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యుత్ సంస్కరణలకు తలొగ్గి పేద ప్రజలను ఇబ్బందులు పెట్టె ఆలోచనలు మానుకోవాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బత్తుల శామ్యూల్ అన్నారు. శుక్రవారం చీరాల ఎలక్ట్రికల్ డి ఈ కార్యాలయం వద్ద వివిధ రాజకీయ పార్టీలు,ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, ట్రుఅప్ చార్జీలు తక్షణమే రద్దు చేయాలని,స్మార్ట్ మీటర్ల బిగించే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలన్నారు. ఇప్పటికే నిత్యావసరాలు, గ్యాస్ రేట్లు ఆకాశాన్ని తాకాయని ఎప్పుడో వాడిన విద్యుత్ కి ఇప్పుడు చార్జీలు వేస్తామని ప్రజల నడ్డి విరిచే ఆలోచనలు ప్రభుత్వం మానుకోవాల న్నారు. కొన్ని రాష్ట్రాలలో స్మార్ట్ మీటర్ల ధర 7000లు ఉంటే ఏపీలో 36000కు పైగా ఉందని బలవంతంగా ప్రజలపై రుద్దే ఆలోచనలు మానుకోవాలన్నారు. ఆదాని మేలు కోసం రాష్ట్ర ప్రజల చెమటను రక్తంగా మార్చవద్దని, ఇప్పటికైనా ప్రజల మేలు కోసం పని చేయా లని లేదంటే రాబోయే ఎన్నికలలో ప్రజాగ్రహానికి గురి కావొద్దని అన్నారు. ఈ కార్యక్రమంలోసిపిఐ సీనియర్ నాయకులు మేడా వెంకటరావు, టిడిపి ఇన్చార్జి మద్దు లూరి మాలకొండయ్య, జనసేననాయకులు గూడూరి శివరామ ప్రసాద్,బిసి ఫెడరేషన్ నాయకులు ఊటుకూరి వెంకటేశ్వర్లు, ప్రజా వేదిక రాష్ట్ర కార్యదర్శి గుమ్మడి ఏసురత్నం,చేనేత జన సమాఖ్యనాయకులు దేవన వీర నాగేశ్వరరావు,జాతీయ చేనేతసంఘ నాయకులు శీలం వెంకటేశ్వర్లు, చీరాల అభివృద్ధి సాధన సమితి కన్వీనర్ శీలం రవికుమార్, ప్రముఖ న్యాయవాది ఊట్ల పవన్ కుమార్,సిపిఐ చీరాల నియోజకవర్గ కార్యదర్శి సిహెచ్ ప్రకాష్ బాబు,ఏఐటియుసి చీరాల అధ్యక్షులు అచ్యుతుని బాబురావు,దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ జిలాని పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలి: జేబీ శ్రీధర్

విశాలాంధ్ర - బల్లికురవ : సీపీఐ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, ట్రూఅప్ చార్జీలు రద్దు చేయాలని కోరుతూ శుక్రవారం బల్లికురవ విద్యుత్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సీనియర్ నాయకులు జెబి శ్రీధర్ మాట్లాడుతూ ఇప్పటికే ప్రజలపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వివిధ రూపాల్లో అనేక భారాలు మోపుతు ప్రజల నడ్డి విరిసిందన్నారు. అది చాలదన్నట్టు విద్యుత్ బిల్లుల పేరుతో అదనపు భారాన్ని మోపుతుందని,విద్యుత్ వినియోగంతో సంబంధం లేకుండా రకరకాల చార్జీల పేరుతో ప్రజలను దోచుకుంటున్నారని విమర్శించారు. దీంతో సామాన్య మధ్య తరగతి ప్రజలు విద్యుత్ బిల్లులు చూసి షాక్‌కు గురవుతున్నారు. ట్రూఅప్ ఛార్జీలు నిలుపుదల చేయడం కాకుండా వాటిని పూర్తిగా రద్దు చేయాలన్నారు. అధికారం చేపట్టకు ముందు జగన్మోహన్ రెడ్డి 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్తు అని చెప్పి గడిచిన 4 సంవత్సరాల పరిపాలనలో ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారని ఆయన మండిపడ్డారు. సుమారు 189 లక్షల మంది విద్యుత్తు వినియోగదారులకు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు బిగించి 13,500 కోట్లు రూపాయలను ప్రజలపై భారమోపుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మరొకసారి కరెంటు చార్జీలు పెంచడానికి ప్రభుత్వం సంసిద్ధమవుతుందని అందుకు నిరసనగా సీపీఐ విద్యుత్ ఉద్యమాన్ని నిర్వహించి ప్రజలపై భారం తగ్గించుటకు నిరసన కార్యక్రమం చేపట్టామన్నారు. విద్యుత్ చార్జీలు మరొకసారి పెంచితే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ప్రజలతో కలసి పోరాటం చేస్తామని హెచ్చరించారు. అనంతరం విద్యుత్ శాఖ అధికారులకు వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ బల్లికురవ నాయకులు నిమ్మల అప్పారావు, నాగబోయిన శివయ్య, ప్రకాష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయండి : గొట్టిపాటి

విశాలాంధ్ర- బల్లికురవ : గ్రామ స్థాయి నుండి తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి నాయకుడు కార్యకర్త కృషి చేయాలని తద్వారా రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రి చేయాలని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ అన్నారు.శుక్రవారం సంతమాగులూరు అడ్డరోడ్‌లోని ఎమ్మెల్యే అతిథి గృహంలో నారాచంద్రబాబు నాయుడు ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారెంటీ టీడీపీ ప్రిలిమనరీ మేనిఫెస్టోపై బల్లికురవ మండలంలోని గొర్రెపాడు,యస్.ఎల్ గుడిపాడు, వైదన, ముక్తేశ్వరం గ్రామాల నేతలతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. గొట్టిపాటి గ్రామాల వారీగా నేతలతో సమావేశమై చర్చించారు. అధికార పార్టీ కుట్రలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అద్దంకి నియోజకవర్గం వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో తెదేపా ఓటరు పేజీ నేస్తం పేరుతో 60 మంది ఓటర్లకు ఒకరిని ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు.ముక్తేశ్వరం గ్రామంలోని బూత్ నెంబర్ 90లో నాయకులందరి పర్యవేక్షణలో ప్రతినిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ క్రియాశీలకంగా పనిచేసే నాయకులు, కార్యకర్తలను ఓటరు పేజీ నేస్తంగా 14మంది ఎంపిక చేయటం అభినందనీ యమన్నారు. ప్రతి గ్రామంలో ఇలా ఒక్కో బూతుకు 15 మంది చొప్పున నియోజకవర్గ వ్యాప్తంగా 296 బూతులకు ఓటరు పేజీ నేస్తం లను ఎంపికను యుద్ధప్రాతిపదికన చేపట్టేలా చర్యలు చేపట్టాలని నేతలకు గొట్టిపాటి దిశానిర్దేశం చేశారు.నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మేనిఫెస్టోను విస్తృతంగా ప్రజలకు తీసుకువెళ్లాలన్నారు. వాటర్ జాబితాలపై నిరంతరం పర్యవేక్షణ తప్పనిసరిని, గ్రామాల్లో ఎటువంటి మనస్పర్థలు లేకుండా ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్త కలిసికట్టుగా పనిచేస్తూ ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీల పెంపుపై వామపక్షాల నిరసన

విశాలాంధ్ర-వేటపాలెం : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ చార్జీల పెంపుపై నిరసనగా శుక్రవారం వామపక్షాలు నిరసన ర్యాలీ నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఇప్పటికే నిత్యవసర ధరలు, పెరిగి ప్రజలు అల్లాడుతుంటే కరెంటు చార్జీలు పెంచి కార్మికులు కర్షకులుపై భారం మోపటం దారుణమని, కార్పొరేట్ కంపెనీల అభివృద్ధి కోసం మాత్రమే ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని, స్మార్ట్ డిజిటల్ కరెంటు మీటర్లంటూ కొత్తగా ప్రతి ఇంటికి మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని ప్రతి మీటర్‌పై రూ.13 వేలు అదాని కంపెనీతో ఒప్పందం కుదుర్చుకుందని కార్పొరేట్ కంపెనీలకకు కట్టబెడుతోందని మండిపడ్డారు. కరెంటు చార్జీలు తగ్గేవరకు మా పోరాటం ఆగదని, ప్రజలందరూ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వార్తి కోట సుబ్బారావులి(సిపిఐ ఎంఎల్), అయ్యప్ప రెడ్డి (సిఐటియు) పింజల భూషణ్ బాబు (ఏటిఎఫ్‌టియు), లేళ్ల రమేష్ (ప్రజాతంత్ర కర్షక సంఘం), పసుమర్తి చంద్రమౌళి (ఏటిఎఫ్‌టియు), రంగనాథ్, గుత్తి హనుమంతరావు (ఏఐఎఫ్‌టియు), పల్లపోలు మనోహర్ లోహియా పాల్గొన్నారు.

విద్యుత్ ఉపకేంద్రం ముట్టడి చేసిన సీపీఐ నేతలు

విశాలాంధ్ర - సంతమాగులూరు : ట్రూఅప్‌పేరుతో పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, అలాగే స్మార్ట్ మీటర్లు బిగించే ఆలోచన విరమించుకోవాలని సీపీఐ నేతలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కేంద్రం అనుసరిస్తున్న విద్యుత్ సంస్కరణలను వ్యతిరేకిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ పిలుపు మేరకు సంతమాగులూరు మండల సమితి శుక్రవారం విద్యుత్ ఉపకేంద్రాన్ని ముట్టడి చేశారు. ముందుగా మండల కార్యదర్శి మల్లెల ఏసోబు, సహాయ కార్యదర్శి కాలేషాగారి ఖాదర్ బాషా ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్ నుంచి ఫ్లెక్సీ చేతబూని ప్రదర్శనగా సబ్ స్టేషన్‌కు చేరుకుని నినదించారు. వారు మాట్లాడుతూ కేంద్రం తీసుకువచ్చిన విద్యుత్ సంస్కరణలు పేరుతో పేదలు, మధ్యతరగతి ప్రజలకు మోయలేని భారంగా మారిందని పేర్కొన్నారు. కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టే విధంగా కరెంటు ఛార్జీల పెంపుదల ఉందని ఆరోపించారు. వీటికి తోడు స్మార్ట్ మీటర్ల బిగించేందుకు కుయుక్తులు పన్నుతున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని, లేకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం విద్యుత్ ఆఫీసు సిబ్బందికి వినతిపత్రం సమర్పించారు. ఈకార్యక్రమంలో బాపట్ల జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు అద్దంకి నాగేశ్వరరావు, నాయకులు రమణయ్య, చింతలయ్య, ధనమ్మ, శిరీష, పెద్దిరాజు, నాగూర్ వలి, వెంకటేశ్వర్లు, మీరావలి పాల్గొన్నారు.

గడువులోగా అర్జీలు పరిష్కరించాలి : ఎస్పీ

విశాలాంధ్ర - బాపట్ల : నిర్దిష్ట గడువులనే స్పందన జగనన్నకు చెబుదాం అర్జీలను పరిష్కరించాలని ఎస్పీ వకుల్‌జిందాల్ ఆదేశించారు. వర్చువల్ విధానంలోఎస్పీ సమీక్షించారు.ఎస్పీ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం పోర్టల్‌లో ఫిర్యాదులను 24 గంటల లోపు పరిశీలించి నిర్దిష్ట గడువులోపు చట్టపరిదిలో ఫిర్యాదుదారుల సమస్యను పరిష్కరించాలన్నారు. పిటిషన్‌దారుని విచారించి సమయంలో తీసిన ఫోటోను తప్పనిసరిగా అప్లోడ్ చేయాలన్నారు.ప్రాపర్టీ నేరాల చేదనపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రాపర్టీ కేసులను చేదించడానికి ప్రతి సర్కిల్ పరిధిలో క్రైమ్ పార్టీలు ఉన్నాయన్నారు. పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలని ప్రవర్తన, కదలికలు అనుమానాస్పదంగా ఉన్న పాత నేరస్తులను విచారించాలన్నారు. ప్రతి సబ్ డివిజన్ పోలీస్ అధికారి ప్రాపర్టీ కేసులపై దృష్టి సారించింది, పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలన్నారు. కేసు నమోదు అయిన వెంటనే జాప్యం వహించకుండా సంబంధిత పోలీసు అధికారి సాక్షులను విచారించి, సాక్షులు ఇచ్చిన వాంగ్మూలం, సాక్షాదారాల ఆధారంగా ముద్దాయిని వెంటనే అరెస్టు చేయాలన్నారు. గత సంవత్సర కాలంతో పోలిస్తే నేరాలను చాలావరకు తగ్గించగలిగామన్నారు. ప్రజలకు, వ్యాపారస్తులకు సీసీ కెమెరాలు ఆవశ్యకతను వివరించి సీసీ కెమెరాలు చేయించాలన్నారు. దాతల సహకారంతో ప్రధానమైన కూడళ్లలో, రద్దీ ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడమేనన్నారు. రాత్రి సమయాలలో సైరన్‌తో గస్తీ నిర్వహించి దొంగతనాలు, నేరాలను కట్టడి చేయవచ్చునన్నారు. బాపట్ల అడిషనల్ ఎస్పీ పి.మహేష్, రేపల్లె డి.ఎస్.పి టి.మురళీకృష్ణ, బాపట్ల, చీరాల డి.ఎస్.ఏలు టి.వెంక టేశ్వర్లు, ఎస్.ప్రసాద్‌రావు, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ పి.బాలమురళి కృష్ణ పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు అందించేందుకే జగనన్న సురక్ష

- ఎమ్మెల్యే కోన రఘుపతి

విశాలాంధ్ర - బాపట్ల : అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందాలనే ఉద్దేశ్యంతో సీఎం జగన్మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే కోన రఘుపతి తెలిపారు. ఎమ్మెల్యే కోన తన ఇంటి వద్ద శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ మేనిఫెస్టోను నిబద్ధతతో అమలు చేశాం కాబట్టి ప్రజలలోకి వెళ్ళి ఇంకా ఎవరి జైన సంక్షేమ ఫలాలు అందకపోతే తెలుసుకొని వారికి అవసరమైన సర్టిఫికెట్లు, అక్కడిక్కడే ఇవ్వటం జరుగుతుందన్నారు. ఒక్కోక్క ఇంట్లో 2,3 కుటుంబాలు ఉండటం వల్ల హౌస్ హెూల్డింగ్ మ్యాచ్లో ఒకరికి ఉద్యోగం ఉన్న మొత్తానికి సంక్షేమఫలాలు . అందని పరిస్థితి ఏర్పడిందన్నారు. అలాంటి వారిని గుర్తించి కుటుంబాలను వేర్వేరుగా మ్యాపింగ్ చేసి సర్టిఫికెట్లు ఇచ్చి సం క్షేమఫలాలు అందించటం జరుగుతుందన్నారు. సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, అధికారులు ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్ర గ్రామాన్ని శనివారం నుంచి నిర్వహించటం జరుగుతుందన్నారు. కావున ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోన కోరారు. సమావేశంలో సీనియర్ నాయ కులు చేజర్ల నారాయణరెడ్డి, కొత్రా ఏడుకొండలు, మాజీ కౌన్సిలర్ కాగిత సుధీర్బాబు ఉన్నారు.

విశాలాంధ్ర బాపట్ల జిల్లా

జగనన్న సురక్ష సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-అద్దంకి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని శాప్‌నెట్ చైర్మన్ నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం రహదారుల అతిథిగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్హత కలిగి ఉండి ధృవీకరణ పత్రాలు అందుబాటులో లేక సంక్షేమ పథకాలకు దూరంగా ఉన్న ప్రజలకు పరిష్కారం చూపేదిశగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సీఎం జగన్ ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగా జూలై1 నుంచి వాలంటీర్లు, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలను తెలుసుకొని వారికి కావల్సిన ధృవీకరణ పత్రాలను ఎటువంటి రుసుం లేకుండా అందజేస్తార న్నారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అందరూ కృషిచేయాలని కృష్ణచైతన్య కోరారు.

రోటరీ సభ్యులకు సన్మానం

విశాలాంధ్ర-అద్దంకి : రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో 2022-23 సంవత్సరంలో రోటరీ ద్వారా విశేష సేవా కార్యక్రమాలు అందించిన రోటరీ సభ్యులకు శుక్రవారం స్థానిక రామసుశీల నిలయంలో సన్మానం చేశారు. రోటరీ అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసరావు,కార్యదర్శి చిన్ని మురళీకృష్ణ,ట్రెజరర్ తమ్మన శ్రీనివాసరావులను రోటరీ అసిస్టెంట్ గవర్నర్ గల్లా సాంబశివరావు,డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్ రుద్రయ్యులు శాలువాలతో ,నూతన వస్త్రాలతో ఘనంగా సన్మానించారు.

జేసీఎస్ మండల ఇన్చార్జిగా నాజర్ ఖాన్

విశాలాంధ్ర - నిజాంపట్నం : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జేసీఎస్ నిజాంపట్నం మండల ఇంచార్జీగా పి.నాజర్ ఖాన్ నియమితులయ్యారు.ఈ మేరకు కేంద్ర పార్టీ కార్యాలయం నుంచి శుక్రవారం ఉత్తర్వులు వెలువడ్డాయి.ఈ సందర్భంగా నాజర్ ఖాన్ మాట్లాడుతూ తనకు పదవి రావడానికి కృషిచేసిన రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తనపై ఉన్న నమ్మకంతో తనకు అప్పజెప్పిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని చెప్పారు.ఈ సందర్భంగా నాజర్ ఖాన్ ను వైసీపీ నాయకులు మోపిదేవి హరనాథ్ బాబు, జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య, ఉప సర్పంచ్ మార్కండేయులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు , పలువురు అభినందనలు తెలియజేశారు.

ఇండస్‌ఇండ్ బ్యాంకు శాఖ ప్రారంభం

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : బాపట్ల జీబీసి రోడ్‌లో పాత బస్టాండ్ సమీపంలో ఇండస్ ఇండ్ బ్యాంకు శాఖను జిల్లా సంయుక్త కలెక్టర్ చామకూరి శ్రీధర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ నూతన జిల్లాగా ఏర్పడిన బాపట్లలో ప్రజల సౌఖర్యార్ధం ఇండస్ ఇండ్ బ్యాంకు శాఖ ప్రారంభించడం ఎంతో అభినందనీయమన్నారు. బ్యాంక్ త్వరితగతిన అభివృద్ధి చెంది బాపట్ల పట్టణంలోని సామాన్యులకు కూడా అందుబాటులోకి రావాలని సంయుక్త కలెక్టర్ కోరారు. ఆకర్షణీయమైన వడ్డీ రేటు ఇస్తున్న బ్యాంకును అందరూ ఆదరించాలన్నారు. అలాగే బ్యాంకు ఏటీఎంలో ఖాతాదారులు ఏనోటు కావాల్సిన అదే డినామినేషన్ నోట్లు రావడం ప్రత్యేకమన్నారు. ఈ కార్యక్రమంలో ఇండస్ ఇండ్ రీజినల్ హెడ్ కొలచిన శ్రీరామ్, క్లస్టర్ హెడ్ ధూళిపాళ్ళ రవి కుమార్, బాపట్ల బ్రాంచ్ మేనేజర్ కొండలు, జీవన్, బ్యాంకు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

హంతకులను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర - చీరాల : అమర్నాథ్‌ని సజీవంగా నోటిలో గుడ్డలు కుక్కి పెట్రోల్ పోసి సజీవ దహనం చేసిన హంతకులను కఠినంగా శిక్షించాలని బిసి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం బీసీ సంఘాల నాయకులు చీరాల అంబేద్కర్ సర్కిల్ వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆర్టీసీ బస్టాండు గోపాలకృష్ణయ్య పార్కు, దర్బార్ రోడ్డు,కూరగాయల మార్కెట్ మీదగా పూలే విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ బాధ్యులు మద్దులూరి మాలకొండయ్య,బీసీ సంఘాల నాయకులు మస్తాన్ రావు,ఎనినుమల యానాదిరావు,పి కొండయ్య, ఎనుముల వీరాస్వామి, కర్పూరపు రమేష్, ఊటుకూరు వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

రైతుల గుర్తింపు కార్డుపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-వేటపాలెం : మండలంలో శుక్రవారం పందిళ్ళపల్లి రైతు భరోసా కేంద్రంలో కౌలు రైతు గుర్తింపు కార్డులు గురించి అవగాహన సదస్సు పందిళ్ళపల్లి పంచాయతీ వద్ద నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిఐ.కాశీ విశ్వనాథ్ , మండల వ్యసాయ సలహా కమిటీ ఛైర్పర్సన్ పి. శ్రీనివాసరావు కౌలు గుర్తింపు కార్డ్ (సి. సి. ఆర్. సి. కార్డులు) తీసుకోవడం వలన కౌలు రైతు కూడా వ్యవసాయ శాఖకు సంబంధించి అన్ని పథకాలకు అర్హులు అవుతారని తెలిపారు. అర్హులైన ప్రతి కౌలు రైతు సి. సి. ఆర్ .సి.కార్డు తీసుకొని దాని ద్వారా ప్రభుత్వం నుంచి లభించే ప్రయోజనాలను పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వి.ఏ.ఏ. సి.హెచ్ చెన్నయ్య, వి హెచ్ ఏ సి.హెచ్.రాజేష్ కుమార్, వీఆర్వో మునీర్,కౌలు రైతులు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు..

మండల జేసీఎస్ ఇన్‌చార్జిగా నరేష్

విశాలాంధ్ర - బల్లికురవ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జేసీఎస్ బల్లికురవ మండల ఇన్చార్జిగా త్రికోలూరి నరేష్ నియ మితులైనట్లు కేంద్ర పార్టీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి.ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి తనకు పదవి రావడానికి కృషిచేసిన శాపు నెట్ చైర్మన్ అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బాచిన కృష్ణ చైతన్యకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా నరేష్ ను పలువురు అభినందించారు.

భిక్షాటనలో సాయి భక్తులు

విశాలాంధ్ర - కొరిశపాడు : మండలంలోని రావినూతల గ్రామంలో గురు పౌర్ణమి సందర్భంగా శుక్రవారం షిరిడి సాయిబాబా భక్తులు భిక్షాటన చేశారు. గుడి నిర్వాహకులు షిరిడి సాయిబాబా మహిమలు ఆదర్శవంతమైన సేవలు సమాజంలో ఎక్కువ మందిని ప్రభావితం చేసే ఈ విధంగా ఉంటాయని, భక్తిశ్రద్ధలతో ప్రజలు ఈ కార్యక్రమాల్లో భాగస్వాములు అవుతారన్నారు. షిరిడి సాయి గుడి ప్రతిష్ట 2011 వ సంవత్సరం జరిగిందని, ప్రతి సంవత్సరం గుడి ప్రతిష్ట సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తామని, గురు పౌర్ణమి ముందు రెండు రోజులు గ్రామంలో భిక్షాటన చేసి మూడవరోజు ఆ మొత్తాన్ని అన్నదాన కార్యక్రమానికి ఖర్చు పెడతామని తెలిపారు. 10000 శాశ్వత చందా దారులు 160 మంది భక్తులు ఉన్నారన్నారు. ఈ చందాల బ్యాంకులో డిపాజిట్ చేసి దీనిపై వచ్చే వడ్డీతో సంవత్సరం అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుందని ప్రతి గురువారం అన్నదాన కార్యక్రమం చేయడం జరుగుతుందన్నారు. వచ్చే నెల 3వ తారీఖు గురు పౌర్ణమి సందర్భంగా అన్నదాన కార్యక్రమం జరుగుతుందన్నారు.గ్రామ ప్రజలు గురు పౌర్ణమి నాడు అశేషంగా పాల్గొని సాయిబాబా కృపకు పాత్రులు కావాలన్నారు.ఈ కార్యక్రమంలో షిరిడి సాయిబాబా కమిటీ అధ్యక్షులు డాక్టర్ చేబ్రోలు విశ్వేశ్వరరావు, నిర్వాహకులు మోపర్తి నరసింహారావు ఉన్నారు.